PEOPLES DAIRY
# పీపుల్స్ డైరీ
విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం
RNI NO: TEL/TEL/2009/28544

రిపోర్టర్లు కావలెను
రాష్ట్రవ్యాప్తంగా వినూత్న శైలిలో దూసుకెళ్తూ, సంచలనాలకు కేరాఫ్‌గా మారిన 'పీపుల్స్‌డైరీ' దినపత్రికలో పనిచేయుటకు
మండలాలు, నియోజవర్గాల వారీగా విలేకరలు కావలెను
తెలుగు భాషపై పట్టు ఉండి రాజకీయ, సామాజిక అంశాలపై రాయగల నేర్పు ఉన్న అభ్యర్థులు క్రింది నెంబర్లకు ఫోన్ చేయండి...
9493019044, 9618509859
పీపుల్స్ డైరీ

సంపుటి : 15 | సంచిక : 45 | Vol : 15 | Issue : 45 | Editor : KONDAPARTHI KIRAN | CELL:9493019044 | కరీంనగర్, మంగళవారం 17 జూన్ 2025 | Karimnagar, Tuesday 17 June 2025 | TELANGANA & ANDHRA PRADESH | పేజీలు : 08 | వెల రూ : 4-00 | Pages : 08 | Price : 4-00



# జనగణనకు కేంద్రం సై..

పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ : కరోనా వైరస్ కారణంగా 2021లో జరగాల్సిన లెక్కల సేకరణ వాయిదా పడటంతో దేశంలో 15 ఏళ్ల తర్వాత జనగణన చేపట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. 2026 అక్టోబర్ నుంచి రెండు దశల్లో జనాభా లెక్కల సేకరణ జరుగుతుంది. తొలిసారిగా కులగణన కూడా చేపట్టనుండగా, ప్రజల కుల, మత వివరాలు సేకరిస్తారు. 2021లో జరగాల్సిన జనగణన కోవిడ్ కారణంగా వాయిదా పడగా, ఈసారి డిజిటల్ విధానంలో ప్రజలు తమ వివరాలు నమోదు చేసుకునే అవకాశం ఉంది. ప్రతిపక్షాలు సైతం జనగణనను త్వరగా ప్రారంభించాలని కోరుతున్నాయి. దేశంలో పదిహేనేళ్ల తర్వాత చేపట్టబోయే జనగణనకు కేంద్ర హెూంశాఖ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశచరిత్రలో మొదటిసారి జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టనున్నారు. వచ్చే 2026 అక్టోబర్ 1 అర్ధరాత్రి నుంచి జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ ప్రారంభించి, రెండు దశల్లో పూర్తిచేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. తొలి విడతలో లడఖ్, జమ్మూ కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో జనాభా వివరాలను సేకరిస్తారు. 2027 మార్చి 1 నుంచి ప్రారంభమయ్యే రెండో దశలో దేశంలోని (మిగతా 2లో...)

- జనాభా లెక్కల సేకరణపై కేంద్రం గెజిట్ విడుదల..
- 15 ఏండ్ల తర్వాత జరుగనున్న తంతు
- కోవిడ్-19 విజృంభణతో నిలిచిన 2021 జనగణన
- తొలిసారి దేశంలో కులాల వారీగా జనాభా లెక్కింపుకు కసరత్తు
- అక్టోబరు 1, 2026 నుంచి ప్రారంభం కానున్న ప్రక్రియ?

# పై 'చేయి' సాధ్యమేనా..?

- స్థానిక ఎన్నికల్లో గెలుపుపై కాంగ్రెస్ కన్ఫిడెంట్
- సన్నబియ్యం... ఇతర పథకాలు ఆదుకుంటాయనే భావన
- వ్యూహాత్మకంగానే మంత్రివర్గ విస్తరణ
- మరోవైపు ప్రతిపక్షం బీఆర్ఎస్‌లో లుకలుకలు
- గ్రామీణ వాతావరణం తమకే అనుకూలంగా ఉందని భావిస్తున్న హస్తం
- కాంగ్రెస్‌పై వ్యతిరేకత ఉందని భావిస్తున్న బీఆర్ఎస్
- ఎలాగైనా సత్తా చాటుతామనే ధీమాలో గులాబీ పార్టీ
- నెలాఖరులోగా ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఛాన్స్

2లో..

# తెలంగాణలో మారనున్న రాజకీయ స్థితిగతులు!




పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ సారి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముహూర్తం మారే అవకాశం కనిపిస్తోంది. జమిలి ఎన్నికల దిశగా ఢిల్లీ కేంద్రం గా కీలక మంత్రాంగం కొనసాగుతోన్న విషయం తెలిసిందే. రెండు దశల్లో జమిలి నిర్వహణ దిశగా కేంద్రం కసరత్తు కొనసా గుతోంది. 2029 పార్లమెంట్ ఎన్నికల్లో తొలి విడత జమిలి నిర్వహణ ఖాయంగా కనిపిస్తోంది. దీంతో, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సైతం 2029 పార్లమెంట్ ఎన్నికలతో పాటుగా నిర్వహించే (మిగతా 2లో...)

- 'జమిలి' దిశగా ఢిల్లీ కేంద్రంగా కీలక మంత్రాంగం
- తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై ఊహించని పరిణామం
- పార్లమెంట్‌తో పాటే నిర్వహించే ఛాన్స్
- గెలుపోటములపై ప్రభావం పడే అవకాశం
- అధికారం ఎవరి సొంతం కానుందో...?

# రైతులకు భారీ శుభవార్త..

- రైతు భరోసా నిధులు విడుదల
- నేటి నుంచే ఖాతాల్లోకి డబ్బులు..!
- ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి



పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : తెలంగాణ రైతులకు శుభ వార్త.. రేపటి నుంచి రైతు భరోసా నిధులు ఖాతాల్లో జమ అవుతాయి. సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రకటన చేశారు. ఇది ఎన్నికల హామీలలో ఒకటి. రైతు భరోసా అనేది పంట పెట్టుబడికి సహాయపడే ఒక సమగ్ర పథకం. కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు కూడా అర్హులు. ఈ నిధుల విడుదల వానాకాలం సాగుకు తోడ్పడుతుంది. హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టమైంది. దీనిపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. (మిగతా 2లో...)

# విమానాలకేమైంది?

- తరచూ ఆందోళనలకు గురిచేస్తున్న ఘటనలు
- సాంకేతిక లోపాలు... బాంబు బెదిరింపులు

పీపుల్స్‌డైరీ-నెట్‌వర్క్ : అహ్మదాబాద్ విమాన ప్రమాదం నుంచి ప్రజలు ఇంకా తేరుకోనేలేదు. విమానం ప్రయాణం అంటేనే హడలిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో ప్రతిరోజూ ఎక్కడో అక్కడ విమాన ప్రమాదాలు, హెలికాప్టర్ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఓవైపు విమానాల్లో సాంకేతిక లోపాలు.. మరోవైపు బాంబు బెదిరింపులు వెరసి విమానాలు ఆలస్యం కావడం, క్యాన్సిల్ కావడం జరుగుతోంది. ఈ క్రమంలో ప్రయాణికులు (మిగతా 2లో...)

# జంక్‌ఫుడ్ కుమ్మేస్తున్నారు

కూల్‌డ్రింక్స్, ప్యాకేజ్ ఫుడ్స్‌పైనే జనం ఎక్కువ ఖర్చు

మొత్తం ఖర్చులో 12 శాతంగా ఈ ఖర్చు

పట్టణాలు, పల్లెల్లోనూ తగ్గేదేలే...

కేంద్రం విడుదల చేసిన ఎకనామిక్ సర్వే రిపోర్ట్‌లో వెల్లడి

2లో



# సమగ్ర నివేదిక అందించండి..

- కళాశాలలకు అవసరమైన వైద్య పరికరాలు, ఖాళీల భర్తీపై చర్యలు తీసుకుంటాం
- మూడేళ్లలో అన్ని మెడికల్ కాలేజీలు పూర్తిస్థాయి వసతులతో ఉండాలి
- నిధుల మంజూరుకు ప్రభుత్వం సిద్ధం

సీఎం రేవంత్‌రెడ్డి

వివరాలు : 2వ పేజీలో...

# పై'చేయి' సాధ్యమేనా?

- స్థానిక ఎన్నికల్లో గెలుపుపై కాంగ్రెస్ కన్ఫిడెంట్
- సన్నబియ్యం... ఇతర పథకాలు ఆదుకుంటాయనే భావన
- వ్యూహాత్మకంగానే మంత్రివర్గ విస్తరణ
- మరోవైపు ప్రతిపక్షం బీఆర్ఎస్‌లో లుకలుకలు
- గ్రామీణ వాతావరణం తమకే అనుకూలంగా ఉందని భావిస్తున్న హస్తం
- కాంగ్రెస్‌పై వ్యతిరేకత ఉందని భావిస్తున్న బీఆర్ఎస్
- ఎలాగైనా సత్తా చాటుతామనే ధీమాలో గులాబీ పార్టీ
- నెలాఖరులోగా ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఛాన్స్



పీపుల్స్‌డైరీ–పొలిటికల్ బ్యూరో : మంత్రివర్గ విస్తరణ తరువాత సీఎం రేవంత్ రెడ్డి పాలనా పరంగా కీలక నిర్ణయాలకు సిద్ధమయ్యారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌లో వరుసగా చోటు చేసుకుంటున్న పరిణామాలు.. కేసీఆర్, కేటీఆర్ విచారణ ఎదుర్కొంటున్న వేళ.. రాజకీయంగా తన పట్టు నిరూపించుకోవాలని భావిస్తున్నారు. అందులో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ దిశగా రేవంత్ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. నేడు తెలంగాణ మంత్రులతో సీఎం సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల తేదీలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉందని ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి పేర్కొన్న విషయం తెలిసిందే. స్థానిక సంస్థల ఎన్నికలు రావడానికి 15 రోజులు మాత్రమే గడువు ఉందన్నారు. మీ గ్రామాల్లో లోటుపాట్లు ఉంటే.. సరిదిద్దుకుని ఎన్నికలకు సిద్ధం కావాలని చెప్పారు. వారంలోగా అర్హులైన రైతులందరికీ రైతు భరోసా, బోనస్ ఇస్తామన్నారు పొంగులేటి. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఇదే సరైన సమయంగా సీఎం రేవంత్ భావిస్తున్నారు. ఇటీవల ముగ్గురు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసారు. కుల గణన తరువాత క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్‌కు ఆశాజనకంగా పరిస్థితి ఉందని అంచనా వేస్తున్నారు. మంత్రివర్గ విస్తరణలో వ్యూహాత్మకంగానే సామాజిక సమీకరణాలు అమలు చేసారు. ఇప్పుడు బీఆర్ఎస్‌లో చోటు చేసుకుంటున్న పరిణామాలు.. అటు కేసీఆర్.. ఇటు కేటీఆర్ వరుసగా విచారణలు ఎదుర్కొంటున్న వేళ ఎన్నికల నిర్వహణ విషయంలో పైచేయి సాధించవచ్చనే అంచనాలతో కాంగ్రెస్ ఉన్నట్లు తెలుస్తోంది. జెడ్పీటీసీ.. ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణ తరువాత గ్రామ పంచాయతీ.. మున్సిపల్ ఎన్నికలు నిర్వహించే ఛాన్స్ కనిపిస్తోంది. అదే సమయంలో రిజర్వేషన్ల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉండనుంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇటీవల నాలుగు పథకాలను అమలు చేయటం ప్రారంభించటం, సన్నబియ్యం పంపిణీతో ప్రస్తుతం గ్రామీణ వాతావరణం రాజకీయంగా తమకు అనుకూలంగా ఉందనే అంచనాల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. దీంతో, ఎన్నికలకు సిద్ధం అవుతున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన గ్రామీణ ప్రజల్లో వ్యతిరేకత ఉందని.. వచ్చే అన్ని ఎన్నికల్లోనూ సత్తా చాటాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. దీంతో, ఇప్పుడు ఎన్నికల సమరం తెలంగాణలో మరోసారి రాజకీయంగా ఉత్కంఠ పెంచుతోంది.



## జనగణనకు కేంద్రం సై

(మొదటి పేజీ తరువాయి)

మిగతా రాష్ట్రాల్లో జనగణన జరుగుతుందని పేర్కొంది. జనాభా లెక్కల సేకరణ ప్రక్రియపై సోమవారం కేంద్ర హెూంమంత్రి అమిత్ షా.. హెూం సెక్రటరీ, రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులతో సమీక్షించారు. హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ అంటే ప్రతి కుటుంబ నివాస స్థితి, ఆస్తులు, సౌకర్యాల గురించి సమాచారాన్ని సేకరిస్తారు.

పాపులేషన్ ఎన్యూమరేషన్ : ప్రతి వ్యక్తి జాతి, సామాజిక–ఆర్థిక, సాంస్కృతిక వివరాలు నమోదు చేస్తారు. ఈ దశలోనే వ్యక్తుల కులం గురించి సమాచారం సేకరిస్తారు.

దేశంలో జనాభా లెక్కలతో పాటు కులగణన నిర్వహించనున్నట్టు కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్ 30న ప్రకటించింది. బీహార్‌లో ఈ ఏడాది చివర అసెంబ్లీ ఎన్నికల జరగనున్న వేళ కేంద్రం ఈ ప్రకటన చేయడం గమనార్హం. బీహార్ జనాభాలో 63% పైగా ప్రజలు వెనుకబడిన తరగతులకు చెందినవారే. కులం వివరాలను మాత్రమే సేకరిస్తామని, వర్గం కాదని కేంద్రం స్పష్టం చేసింది. ప్రతి వ్యక్తి తన కులం, మతం వివరాలను తెలియజేయాల్సి ఉంటుంది.

ఇతర వెనుకడిన తరగతులకు (ఓబీసీ) సంబంధించి దేశవ్యాప్తంగా ఒకే జాబితా లేదు. రాష్ట్రాల ఓబీసీ జాబితాలు భిన్నంగా ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం ఓబీసీల కోసం నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ద్వారా ఒక జాబితా నిర్వహిస్తోంది. కానీ రాష్ట్రాల జాబితాలు విస్తృతంగా ఉంటాయి. కులగణనపై కేంద్రం ప్రకటన చేయడంతో రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి ఎత్తివేయాలని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. దేశంలో సాధారణంగా ప్రతి పదేళ్లకు ఒకసారి జనగణన జరుగుతుంది. చివరిసారిగా 2011లో జరిగింది. కానీ, 2021 జనగణన కోవిడ్–19 వ్యాప్తితో రద్దయ్యింది. కాబట్టి 2027 జనగణన, 16 ఏళ్ల విరామం తర్వాత మొదలయ్యే తొలి గణన. ఇదే మొదటి 'డిజిటల్ జనగణన' అవుతుంది. ఎందుకంటే ప్రజలే స్వయంగా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదుచేసుకునే అవకాశం కూడా ఉంటుంది. ఈ జనగణనను త్వరగా ప్రారంభించాలని ప్రతిపక్ష పార్టీలు కోరుతూ ఉన్నాయి.

## రైతులకు భారీ శుభవార్త..

(మొదటి పేజీ తరువాయి)


తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాది మంది అన్నదాతలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న రైతు భరోసా పథకం కింద ఆర్థిక సహాయం రేపటి (జూన్ 17) నుంచి వారి బ్యాంకు ఖాతాల్లో జమ కానుంది. ఈ శుభవార్తను స్వయంగా రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ప్రధాన హామీలలో ఒకటైన ఈ పథకం అమలుతో, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి స్పష్టమైంది. ఎకరాలతో సంబంధం లేకుండా, అర్హులైన రైతులందరి ఖాతాల్లో రూ.12,000 చొప్పున నిధులు జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

రైతు భరోసా పథకం అనేది తెలంగాణ రైతన్నలకు పంట పెట్టుబడి కోసం అందించే సమగ్ర ఆర్థిక సహాయ కార్యక్రమం. గతంలో ఉన్న 'రైతు బంధు' పథకం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నూతన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద, అర్హులైన రైతులందరికీ ఏడాదికి ఎకరానికి రూ.12,000 చొప్పున ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఈ మొత్తాన్ని ఖరీఫ్ (వానాకాలం) , రబీ (యాసంగి) సీజన్లకు గాను ఒక్కో విడతలో రూ.6,000 చొప్పున పంపిణీ చేస్తారు. ఈ నిధులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ కూలీ ఖర్చులు వంటి పంట పెట్టుబడి అవసరాలను తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడతాయి. ఈ పథకం గత ప్రభుత్వ విధానాల కంటే మరింత సమ్మిళితమైనది. ఇది భూ యజమానులతో పాటు, కౌలు రైతులు మరియు భూమిలేని వ్యవసాయ కార్మికులను కూడా తన పరిధిలోకి తీసుకువస్తుంది. ధరణి పోర్టల్‌లో నమోదైన భూమి కలిగిన పట్టాదారులు, అటవీ హక్కుల గుర్తింపు పట్టాదారులు కూడా 'రైతు భరోసా'కు అర్హులు. పారదర్శకతను పెంచే లక్ష్యంతో నిధులను నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారు.

**హామీల అమలు.. ప్రభుత్వ నిబద్ధత**

గత కొన్ని నెలలుగా.. రైతు భరోసా నిధుల విడుదలపై రైతన్నల్లో కొంత ఉత్కంఠ నెలకొంది. అయితే.. నూతన ప్రభుత్వం ఆర్థిక పరిస్థితులను సమీక్షించి, ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఇప్పుడు నిధులను విడుదల చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు నిధుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేశారు. తద్వారా వానాకాలం సాగు ప్రారంభానికి ముందే రైతన్నలకు పెట్టుబడి అందుబాటులోకి వస్తుంది.

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో లభిస్తున్న ఈ ఆర్థిక చేయూత, వారిని అప్పుల ఊబి నుంచి బయటపడటంతో పాటు, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడానికి కూడా సహాయపడుతుంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 'ఆరు గ్యారెంటీలలో' రైతు భరోసా కూడా ఒకటి. ఈ గ్యారెంటీలను దశలవారీగా అమలు చేస్తూ, ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం అమలు, తక్షణ నిధుల విడుదల ద్వారా వ్యవసాయ రంగాన్ని సుస్థిరం చేయాలని, రైతుల ఆర్థిక సాధికారతను సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టుదలతో ఉంది. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కూడా సానుకూల ప్రభావాన్ని చూపుతుందని అంచనా.





## మారనున్న రాజకీయ స్థితిగతులు

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం ఉన్నట్లు చర్చ జరుగుతోంది. అదే జరిగితే.. కలిసొచ్చేదెవరికో అనే చర్చ జరుగుతోంది. కేంద్రంలో బీజేపీ మూడో సారి అధికారంలోకి వచ్చిన తరువాత జమిలి పైన కసరత్తు వేగవంతం చేసింది. 2029లో తొలి విడత జమిలి నిర్వహించే యోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. దేశ వ్యాప్తంగా రెండు దఫాల్లో జమిలి ప్రక్రియ అమలు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. దీంతో, 2029లో కొన్ని రాష్ట్రాలతో కలిపి లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. 2034 నాటికి మిగతా రాష్ట్రాలను కలిపి జమిలి జరగనుంది. 129వ రాజ్యాంగ సవరణ బిల్లుపై రాష్ట్రాలకు జేపీసీ రానుంది. అందరి అభిప్రాయాలు తీసుకొని తుది నిర్ణయం తీసుకోనున్నారు. అదే జరిగితే ఈ సారి తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు.. ఈసారి లోక్‌సభ ఎన్నికలతో కలిసి జమిలిగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇందులో భాగంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను 2029లో లోక్‌సభ ఎన్నికలతో పాటు నిర్వహించాలనే యోచనలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను తొలిదఫా జమిలిగా నిర్వహించాలని యోచిస్తున్నట్లు చెబుతున్నారు. కాగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు రాష్ట్ర అసెంబ్లీకి చాలా దఫాలు పార్లమెంటుతో కలిపే ఎన్ని కలు జరిగాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక జరిగిన 2014 ఎన్నికలు కూడా జమిలిగానే నిర్వహించారు. అయితే ఆ తర్వాత 2018లో నాటి కేసీఆర్ ప్రభుత్వం లోక్‌సభతో కాకుండా సుమారు ఐదు నెలల ముందుగానే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లింది. 2023లో ఎన్నికలు జరుగగా డిసెంబర్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఈ లెక్కన 2028 డిసెంబర్ నాటికి తిరిగి ఎన్నికల ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంది. అయితే, ఢిల్లీలో జరుగుతున్న ప్రచారం మేరకు తెలంగాణ అసెంబ్లీ ఎన్నిక లు 2029 లో పార్లమెంట్ తో పాటుగా జరుగుతాయని భావిస్తున్నారు. 2024 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికలతో పాటుగా ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కింల అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. మిగిలి న రాష్ట్రాల్లో అక్కడి షెడ్యూల్ కు అనుగుణంగా జరుగుతున్నాయి. అయితే 2024 పార్లమెంటు ఎన్నికలకు సుమారు ఏడాది ముందుగానీ, ఏడాది తర్వాతగానీ అసెంబ్లీ ఎన్నికలు జరిగిన రాష్ట్రా లను ఒక కేటగిరీగా తీసుకోవాలని కేంద్రం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అంటే 2028, 2029లో ఎన్నికలు జరగాల్సి ఉన్న రాష్ట్రాలను తొలి విడతలో పరిగణనలోకి తీసుకోనున్నారు. ఈ లెక్కన 2028లో తెలంగాణతోపాటు పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. 2029లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, హరియాణ, జారండ్, మహారాష్ట్ర ఉన్నాయి. ఈ 16 రాష్ట్రాలకు 2029 పార్లమెంటు ఎన్నికలతో కలిపి జమిలి ఎన్నికలు నిర్వహించే ఆలోచన చేస్తున్నారు. దీంతో.. ఇదే జరిగితే రాజకీయంగా ఎన్నికలు ఎవరికి కలిసి వస్తాయనే అంచనాలు మొదలయ్యాయి.

## జంక్‌ఫుడ్ కుమ్మేస్తున్నారు...

- కూల్‌డ్రిక్స్, ప్యాకేజ్ ఫుడ్స్‌పైనే జనం ఎక్కువ ఖర్చు
- మొత్తం ఖర్చులో 12 శాతంగా ఈ ఖర్చు
- పట్టణాలు, పల్లెల్లోనూ తగ్గేదేలే...
- కేంద్రం ఎకనామిక్ సర్వే రిపోర్ట్ ను విడుదల చేసింది.

పీపుల్స్‌డైరీ–వెబ్‌డెస్క్ : ఉరుకులు పరుగుల జీవితం.. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు జంక్ ఫుడ్ ఎక్కువగా తింటున్నారు. ఇటు పట్టణాలు, పల్లెల్లో కూడా కూల్ డ్రింక్స్, ప్యాకేజ్ ఫుడ్, ఇతర జంక్ ఫుడ్ కోసం ప్రతి నెల ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఒక్కో వ్యక్తి నెలలో చేసిన ఖర్చులపై తాజాగా కేంద్రం ఎకనామిక్ సర్వే రిపోర్ట్ ను విడుదల చేసింది. ఆ రిపోర్టులో పల్లెల్లో, పట్టణాల్లో సగటు మనిషి నెల ఖర్చు ఎలా ఉంది అనే దానిపై ఈ అధ్యయనం జరిగింది.. ఆ రిపోర్ట్ ఎలా ఉంది.. ఏమని చెప్పింది.. ఈ వివరాలను తెలుసుకోండి.. పల్లె ప్రాంతాల్లో ఒక్కో వ్యక్తి నెలకు సగటున 5435 రూపాయలు ఖర్చు చేయగా... అదే పట్టణంలో దాదాపు 8978 ఖర్చు చేస్తున్నట్టు సర్వేలో వెల్లడైంది. అయితే 2022 –23 లో పల్లెల్లో సగటు ఖర్చు 4802 రూపాయలకు పైగా ఉండగా.. అది పట్టణంలో 8158గా ఉంది. మామూలుగా సిటీ లాంటి ప్రాంతాల్లో కూల్ డ్రింక్స్, జంక్ ఫుడ్ లాంటి పదార్థాల వినియోగం ఎక్కువగా ఉంటుంది. కానీ ఇప్పుడు ఇదే ట్రెండు గ్రామాలకు కూడా విస్తరించింది. గ్రామాలు – పట్టణాలు – నగరాలు అని తేడా లేకుండా ఎక్కువగా జంక్ ఫుడ్ పైనే ఖర్చు చేస్తున్నారని అధ్యయనం తెలిపింది. సిటీలో ఒక్కో వ్యక్తి సగటున జంక్ ఫుడ్ కోసం వెయ్యి రూపాయలకు పైగానే ఖర్చు చేస్తున్నారు. అది మొత్తం ఖర్చులో 12 శాతంగా ఉంది. మరి పల్లెల్లో ఒక్కో వ్యక్తి ఈ జంక్ ఫుడ్ కోసం దాదాపు రూ.500 రూపాయల వరకు ఖర్చు చేస్తున్నారు.. ఇది మొత్తం ఖర్చులో 9% గా ఉంది. పట్టణంలో జంక్ ఫుడ్ తర్వాత ఎక్కువ ఖర్చు ఇంటి రెంట్ కోసం ఖర్చు చేస్తుండగా.. గ్రామాల్లో మొత్తం ప్రయాణాల కోసం ఖర్చు చేస్తున్నారు. ప్రయాణాల తర్వాత గ్రామీణ ప్రజలు మందు, సిగరెట్, అంటే హానికరక పదార్థాలపైనే ఎక్కువ మొత్తంలో ఖర్చు చేస్తున్నారు. సగటున ఒక్కో వ్యక్తి వాటిపై దాదాపు 400 రూపాయల వరకు ఖర్చు చేస్తుండటం ఆందోళన కలిగించే విషయం. గ్రామాలతో పోలిస్తే పట్టణాల్లో పొగాకు మందుపై దాదాపు 300 రూపాయల వరకు ఖర్చు చేస్తున్నారని అధ్యయనం పేర్కొంది.



## విమానాలకేమైంది?

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడమే కాదు.. ఏం జరుగుతుందో తెలియని అయోమయంలో ఆందోళన చెందుతున్నారు. తాజాగా జర్మనీనుంచి హైదరాబాద్‌కు రావాల్సిన లుఫ్తాన్సా విమానం అనూహ్యంగా వెనుదిరిగింది. జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ విమానాశ్రయం నుంచి హైదరాబాద్‌కు బయల్దేరిన ఎల్‌హెచ్ 752 విమానం టేకాఫ్ అయిన కొన్ని గంటల్లోనే వెనక్కి వెళ్లి, తిరిగి ఫ్రాంక్‌ఫర్ట్‌లోనే ఆదివారం సాయంత్రం ల్యాండ్ అయింది. ఈ ఘటనకు బాంబు బెదిరింపు కారణమని కొన్ని వర్గాలు చెబుతుండగా, ల్యాండింగ్‌కు అనుమతి లభించకపోవడమే కారణమని లుఫ్తాన్సా సంస్థ పేర్కొంది. స్థానిక కాలమానం ప్రకారం లుఫ్తాన్సా విమానం ఆదివారం మధ్యాహ్నం 2:14 గంటలకు ఫ్రాంక్‌ఫర్ట్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరింది. ఈ విమానం సోమవారం తెల్లవారుజామున హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే, విమానం గాల్లోకి లేచిన సుమారు రెండు గంటల తర్వాత బాంబు బెదిరింపు వచ్చినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. దీంతో విమానాన్ని వెనక్కి మళ్లించినట్లు సమాచారం. అయితే, లుఫ్తాన్సా సంస్థ ఓ జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ప్రకటనలో ఈ వార్తలను ఖండించింది. హైదరాబాద్‌లో విమానం ల్యాండ్ అవడానికి అనుమతి లభించకపోవడంతోనే వెనక్కి మళ్లించాల్సి వచ్చిందని స్పష్టం చేసింది. ఎయిర్‌లైన్ లైవ్ ఫ్లైట్ ట్రాకర్ ప్రకారం విమానం ఆదివారం సాయంత్రం 5:30 గంటల ప్రాంతంలో తిరిగి ఫ్రాంక్‌ఫర్ట్‌లో సురక్షితంగా ల్యాండ్ అయింది. హైదరాబాద్‌లోని తన తల్లిని కలిసేందుకు వస్తున్న ఒక మహిళా ప్రయాణికురాలు మాట్లాడుతూ హైదరాబాద్‌లో విమానం ల్యాండ్ చేయడానికి అనుమతి రాలేదని తమకు చెప్పారని, సోమవారం ఉదయం 10 గంటలకు ఇదే విమానంలో మళ్లీ బయలుదేరుతామని పేర్కొన్నారని మరో జాతీయ వార్తా సంస్థకు వివరించారు. ప్రయాణికులందరికీ రాత్రి బస ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు.

ఇదిలా ఉంటే.. చెన్నైకి రావాల్సిన బ్రిటిష్ ఎయిర్‌వేస్‌కు చెందిన బోయింగ్ విమానం లండన్‌లోని హిత్రో ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరిన కాసేపటికి తిరిగి అదే విమానాశ్రయానికి చేరుకుంది. సాంకేతిక కారణాలతో విమానం వెనక్కి మళ్లినట్లు అధికారులు పేర్కొన్నారు. విమానం ఎయిర్‌పోర్ట్‌లో సురక్షితంగా ల్యాండ్ అయిందని, తమ బృందాలు తిరిగి విమానం బయలుదేరేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు బ్రిటిష్ ఎయిర్‌వేస్ పేర్కొంది.

## సమగ్ర నివేదిక అందించండి..

- కళాశాలలకు అవసరమైన వైద్య పరికరాలు, ఖాళీల భర్తీపై చర్యలు తీసుకుంటాం
- మూడేళ్లలో అన్ని మెడికల్ కాలేజీలు పూర్తిస్థాయి వసతులతో ఉండాలి
- నిధుల మంజూరుకు ప్రభుత్వం సిద్ధం
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు



పీపుల్స్‌డైరీ–హైదరాబాద్: రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని, ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి అక్కడ ఏం అవసరాలు ఉన్నాయి ఎంత మేర నిధులు కావాలి.. తక్షణమే పూర్తి చేయాల్సిన పనులు ప్రభుత్వపరంగా అందించాల్సిన సహాయం తదితర వివరాలతో నివేదికను సమర్పించాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐసీసీసీలో సోమవారం ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) రాష్ట్రంలోని వైద్య కళాశాలలకు సంబంధించి లేవనెత్తిన పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నియామకాలు, బోధన సిబ్బందికి ప్రమోషన్లు, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రుల్లో పడకల పెంపు, ఆయా కళాశాలలకు అవసరమైన వైద్య పరికరాలు, ఖాళీల భర్తీ వీటన్నింటిపై సమగ్ర నివేదిక రూపొందించి అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేస్తామని సీఎం తెలిపారు.

కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి నిధులు, అనుమతులకు సంబంధించిన అంశాలుంటే వెంటనే తెలియజేయాలని, కేంద్ర మంత్రి జేపీ నడ్డా, ఆ శాఖ అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరిస్తామని సీఎం పేర్కొన్నారు. నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ (జపాన్ భాష) ను ఒక ఆప్షనల్‌గా నేర్పించాలని, జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉందని సీఎం తెలిపారు. ఈ విషయంలో మనకు మద్దతు ఇచ్చేందుకు జపాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం వెల్లడించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారిని పరీక్షించే వైద్యులు, ఆసుపత్రుల సమయాల పర్యవేక్షణకు ఒక యాప్‌ను వినియోగించే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. విద్యా, వైద్య రంగాలు ఎంతో కీలకమని, ప్రతి నెలా మూడో వారంలో ఈ రెండు శాఖలపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంతిల్లు

## రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ






**మట్టెవాడ, జూన్ 16 (పీపుల్స్ డైరీ):** పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని, వారి కలలను సాకారం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం వరంగల్ నగరంలోని ఓ సిటీలోని మంత్రి క్యాంప్ కార్యాలయ ఆవరణలో వరంగల్ తూర్పు నియోజకవర్గం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఉత్తర్వుల జారీ చేసే కార్యక్రమంలో మంత్రి సురేఖ ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావులతో కలిసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడు తూ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్‌లు అందిస్తామని పేదవారికి అందచేయలేదని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామ న్నారు. ప్రతి నిరుపేద బిడ్డకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్లు మంజూరు చేస్తూ, ప్రతి నిరుపేద కుటుంబానికి రూ.5 లక్షలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందన్నారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో కోట్ల రూపాయలు వెచ్చించి 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని సురేఖ తెలిపారు.వరంగల్ తూర్పు నియోజక వర్గానికి 3,500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా అందులో 1,659 ఇందిరమ్మ ఇళ్ల ఉత్తర్వుల పత్రాలను లబ్ధిదారులకు నేడు అందచేయడం జరిగిందన్నారు. మిగిలిన అర్హులైన లబ్ధిదారులకు వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే మంజూరు పత్రాలు అందచేయడం జరుగుతుందన్నారు. అత్యంత నిరుపేద అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా ప్రభుత్వం పారదర్శకంగా పోర్టల్ ద్వారా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మంజూరి పత్రాలు స్వీకరించిన లబ్ధిదారులు త్వరగా ఇళ్ళను నిర్మించుకొని గృహ ప్రవేశానికి ఆహ్వానించాలని మంత్రి కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 లకే సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అన్ని రంగాల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం ముందుకెళ్తున్నామని, పేదల సమస్యలు మానవతా దృక్పథంతో అధికారులు పరిశీలించి త్వరితంగా పరిష్కరించాలన్నారు. నగరంలో స్లమ్ ప్రాంతాల్లో గుడిసెలు నివసిస్తున్న వారికి పట్టాలు ఇవ్వాలని ఇంచార్జ్ మంత్రిని కోరగా, లేఅవుట్ ప్రతిపాదన సిద్ధం చేయాలని కలెక్టర్లకు ఆదేశించారని ఈ సందర్భంగా మంత్రి సురేఖ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు వస్కుల బాబు, సోమిశెట్టి ప్రవీణ్, పల్లం పద్మ, ముష్కమల్ల అరుణ, చింతాకుల అనిల్ కుమార్, భోగి సువర్ణ, పోశాల పద్మ, కావటి కవిత, బైరబోయి న ఉమాదామోదర్ యాదవ్, గుండు చందన పూర్ణచందర్, ఓని స్వర్ణలత, పుర్కాన్, బాల్నే సురేష్, బస్వరాజు కుమారస్వామి, సురేష్ జోషి, ఇందిరమ్మ ఇళ్ల నోడల్ అధికారి రామ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, ఆర్.డిఓ సత్యపాల్ రెడ్డి, రెవెన్యూ, హౌసింగ్, మెప్మా, బల్దియా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మొగుళ్ళపల్లి, జూన్ 16 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని రంగాపురం గ్రామంలోని జడ్పీ ఎస్ ఎస్ లో తమతో పాటు కలిసి చదువుకున్న తోటి మిత్రునికి ఆర్థిక సహాయం అందించారు. ఎస్ఎస్‌సి 2005వ సంవత్సరంలో 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన అచ్చ మహేందర్ తండ్రి సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అచ్చమహేందర్‌తో చదువుకున్న స్నేహితులు తమ మిత్రుడికి 20వేల రూపాయల నగదును ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. తమతో చదువుకున్న మిత్రుడు తండ్రి మృతి చెందడంతో ఆర్థిక సహాయం అందించి తోడుగా నిలిచామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైనాల మహేందర్, బల్తా రాజు, ముస్కా రాజ్ కుమార్, నా మని కృష్ణమోహన్, కత్తి రాజు, మ్యాదరి రాజేందర్, పావుశెట్టి అశోక్, రత్న చిరంజీవి, బొడ్డుపల్లి సతీష్, అచ్చ రాజయ్య, గాలి సుధాకర్, కో డిమాల శ్రీనివాస్, మంగళంపల్లి రమేష్ పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ సేవలపై ప్రజలకు అవగాహన సదస్సు




**మొగుళ్ళపల్లి, జూన్ 16 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని మొగుళ్ళపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో సోమవారం రోజున పరకాల సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెంట్ పోస్ట్ ఆఫీస్ బాటోత్ అనంత్ రామ్ నాయక్ డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ పోగ్రాం ద్వారా గ్రామస్తులకు పోస్ట్ ఆఫీస్ సేవలపై అవగాహన కల్పించారు. అనంత రామ్ నాయక్ మాట్లాడుతూ.పోస్ట్ ఆఫీస్ పథకాలైన ఎస్‌బి/ఆర్‌డి, ఎస్ ఎస్ఎ/టి డి, ఇన్సూరెన్స్ పథకాలు ఆర్‌పిఎల్ఐ/పిఎల్ఐ, ఐపిపిబి ద్వారా అందించే జిఎజి, జనరల్ ఇన్సూరెన్స్, కేవలం 555 తోపాటు 755 రూపాయలు ద్వారా పదిలక్షల రూపాయల నుండి పదిహేను లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా ఇన్సూరెన్స్ గురించి ప్రజలకు మొగుళ్ళపల్లి మండలం లోని పదిహేనుగ్రామాలలో మినీ ఎటిఎం లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేసారు. ప్రధానమంత్రి ఇన్సూరెన్స్ పథకాలైన పీఎం ఎస్బిఐ 20 రూపాయలతో పిఎంజెజెబివై స్కీంతో రెండు లక్షల వరకు బీమా వర్తించనున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మొగుళ్లపల్లి ఎస్‌పిఎం, సిహెచ్ మల్లేష్ పోస్ట్ ఆఫీస్ బిపిఎంఎస్, ఏబీపీఎంఎస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇద్దరు వాహనదారులకు జరిమాన

**మట్టెవాడ, జూన్ 16 (పీపుల్స్ డైరీ):** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ ఇద్దరు వాహనదారులకు కోర్టులో వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం రూ.1500/- జరిమాన విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణ తెలిపారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో మరో 30 మందికి రూ.38,900/- జరిమాన విధించినట్లు సీఐ రామకృష్ణ వెల్లడించారు.

## రామాలయానికి వెండి ఆభరణాలకు నగదు అందజేత



**గణపురం, జూన్ 16 (పీపుల్స్ డైరీ):** మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో వెండి, గొడుగులు, ధనస్సు, విల్లు కొనుగోలు చేసేందుకు అవసరమైన 40వేలు నగదును మండల కేంద్రానికి చెందిన రాచర్ల సరోజన ఆనందం దంపతులు సోమవారం ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపెల్లి గోవర్ధన్ గౌడ్ కు అందజేశారు. ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా రాచర్ల ఆనందం మాట్లాడుతూ... స్వగ్రామంలోని రామాలయం ఎంతో అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని ఆ అభివృద్ధిలో భాగంగా తన వంతుగా శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారికి వెండి గొడుగులు, విల్లు,ధనస్సును అందజేయటం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్,సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్, బండారు శంకర్, బటిక స్వామి, మాదాసు అర్జున్, బూర రాజగోపాల్, మాదాసు మొగిలి, దయ్యాల భద్రయ్య, పాండవుల భద్రయ్య, ఉయ్యాల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ డీఈఓని విధుల నుంచి తొలగించాలి!

## వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో ధర్నా




**మట్టెవాడ, జూన్ 16 (పీపుల్స్ డైరీ):** వరంగల్ మండలం ఎల్బీనగర్ ప్రాంతంలో అనుమతి లేకుండా నడుస్తున్న షహీన్ హైస్కూల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గత వారం రోజులుగా పోరాటాలు చేస్తుంటే విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అనుమతి లేని షహీన్ హైస్కూల్ బోర్డులను తొలగిస్తామని హామీ ఇచ్చిన వరంగల్ జిల్లా డిఈఓ జ్ఞానేశ్వర్ పరోక్షంగా షహీన్ హైస్కూల్ యాజమాన్యానికి సహకరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు హకీమ్ నవీద్, గడ్డం నాగార్జున, ఎల్.శరత్, చుక్క ప్రశాంత్ లు సోమవారం ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాహిన్ స్కూల్ కి అనుమతి లేదంటూ వామపక్ష విద్యార్థి సంఘాలు మండల విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకుపోయినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ స్కూల్ యాజమాన్యం అనుమతి లేకుండా అడ్మిషన్లు తీసుకుంటూ స్కూలు నిర్వహిస్తున్న బోర్డులను తొలగించకుండా సీజ్ చేయకుండా నిర్లక్ష్యంగా వివరిస్తున్నారని దీనివల్ల విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా గతంలో అనేక ఆరోపణలు ఉన్న డిఈఓను తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు.

# ఇంటర్ సప్లమెంటరీ ఫలితాల వెల్లడి

## ప్రథమ సంవత్సరంలో 6 శాతం ఉత్తీర్ణత పెరుగుదల - డిఐఈఓ డాక్టర్ జి.శ్రీధర్ సుమన్



**మట్టెవాడ, జూన్ 17 (పీపుల్స్ డైరీ):** ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర సప్లమెంటరీ పరీక్షల ఫలితాలు సోమవారం వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో రెండవ సంవత్సరం జనరల్ వరంగల్ జిల్లా ఫలితాల వివరాలను జిల్లా మాధ్యమిక విద్యాధికారి (డిఐఈఓ) డాక్టర్ జి.శ్రీధర్ సుమన్ వెల్లడించారు. ఇంటర్ బోర్డు కార్యాలయంలో ఫలితాలను విడుదల చేశారని జిల్లాలోని ఇంటర్ ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థుల్లో 1847 మంది పరీక్షలకు హాజరు కాగా 977 మంది ఉత్తీర్ణులయ్యారని 59.9.% ఉత్తీర్ణత, ఒకేషనల్ విద్యార్థుల్లో 244 మంది పరీక్షలకు హాజరు కాగా 157 మంది ఉత్తీర్ణుల య్యారని 64.34.% ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విద్యార్థుల్లో 2820 మంది పరీక్షలకు హాజరు కాగా 1780 మంది ఉత్తీర్ణులయ్యారని 63.12.% ఉత్తీర్ణత, ఒకేషనల్ విద్యార్థుల్లో 317 మంది పరీక్షలకు హాజరు కాగా 241 మంది ఉత్తీర్ణులయ్యారని 76.03.% ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో వార్షిక పరీక్షా ఫలితాలతో పోలిస్తే ప్రథమ సంవత్సరం 6 శాతం ఉత్తీర్ణత పెరిగిందని స్పష్టం చేశారు. వార్షిక పరీక్షల్లో 58% ఉత్తీర్ణత ఉండగా, సప్లమెంటరీలో 64.4% (3137 మందికి గాను 2021 ఉత్తీర్ణత) నమోదు చేసుకోగా 6 శాతం గణనీయంగా పెరిగినట్లు శ్రీధర్ సుమన్ తెలిపారు.

## ఘనంగా ఆర్మీ జవాన్‌కు సన్మానం..

**కేసముద్రం, 16 (పీపుల్స్ డైరీ) :** ఆపరేషన్ సింధూర్లో పాల్గొన్న ఆర్మీ జవాన్ కు టియుడబ్ల్యూజె హెచ్ 143 యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆ యూనియన్ మండల అధ్యక్షుడు ఎసల్ల సత్యనారాయణ మాట్లాడుతూ.. కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన జెనిగల మురళి ఆర్మీ జవాన్ ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్లో ఆయన పాల్గొన్నాడని తెలిపారు. దాయాది దేశానికి ఇండియన్ ఆర్మీ చుక్కలు చూపించిందన్నారు.ఆపరేషన్ సింధూర్ తో ఉగ్ర స్థావరాలను పేల్చి విజయకేతనం ఎగురవేశారని కొనియాడారు. సైనికుడికి సన్మానం చేస్తే దేశానికి చేసినట్లేనని సెలవులపై వచ్చిన ఆర్మీ జవాన్ మురళికి సన్మానం చేయడం ఆనందకరమన్నారు. ఈ కార్యక్రమంలో



పాత్రికేయులు గాజుల రవి, కూన శ్రీను, రవిచంద్ర, దామోదర్, జగన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి సురేఖను కలిసిన గ్రేటర్ కమిషనర్

**మట్టెవాడ, జూన్ 16 (పీపుల్స్ డైరీ):** వరంగల్ మహా నగరపాలక సంస్థ కమిషనర్ గా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన చాహత్ బాజ్ పాయ్ సోమవారం మధ్యాహ్నం ఆర్ అండ్‌బి అతిథి గృహంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియచేశారు.

## 18న స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశ పరీక్ష

**గణపురం, జూన్ 16 (పీపుల్స్ డైరీ) :** ప్రస్తుత విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల మండలస్థాయి ప్రవేశ పరీక్షా పోటీలను ఈ నెల 18న గణపురం మండలంలో నిర్వహించనున్నారు. దీని ద్వారా హకీంపేట స్పోర్ట్స్ స్కూల్, కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతిలో ప్రవేశాలు కల్పిస్తారు. బుధవారం ఉదయం 9 గంటలకు ఈ పోటీలను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని క్రీడా మైదానంలో నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంఈవో ఉరుగొండ ఉప్పలయ్య, మండల ఇన్‌చార్జి వ్యాయామ ఉపాధ్యాయురాలు కోసరి సరిత వెల్లడించారు. ఈ ప్రవేశపరీక్షలో పాల్గొనే విద్యార్థులు 2016 సెప్టెంబర్ 1 నుంచి 2017, సెప్టెంబర్ 31 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. అదేవిధంగా tgss.telangana.gov.in వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకొని ప్రింట్ కాపీని తీసుకొని రావాలని కోరారు. వివరాలకు 9989545288 ఫోన్ నెంబరును సంప్రదించాలని సూచించారు.

## స్టేట్ ఆర్గనైజర్ సెక్రటరీగా సదానందం



**చిట్యాల, జూన్ 16(పీపుల్స్ డైరీ) :** తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యునైటెడ్ అసోసియేషన్ కమిటీ తీర్మానం ప్రకారం స్టేట్ ఆర్గనైజర్ సెక్రెటరీగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో కారోబారుగా విధులు నిర్వహిస్తున్న అంకం సదానందంను నియమించినట్లు స్టేట్ ప్రెసిడెంట్ సాదుల శ్రీకాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సదానందంకు తోటి సిబ్బంది ఆయన మిత్రులు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.

## కేటీఆర్ సేన సోషల్ మీడియా అధ్యక్ష పదవికి రాజీనామా



**చిట్యాల, జూన్ 16 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని నైన్ పాక గ్రామానికి చెందిన గొర్రె అనిల్ యాదవ్ కేటీఆర్ సేన సోషల్ మీడియా అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో చురుకుగా అహర్నిశలు కష్టపడి పని చేసిన ఫలితం లేదని ఎన్నో కేసులు అనుభవించిన లక్ష్యాన్ని సాధించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు బీఆర్ఎస్ పార్టీలో ప్రోత్సహించి సహకరించిన మాజీ శాసన సభ్యులు గండ్ర వెంకటరమణా రెడ్డి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి చిట్యాల మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్ కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ భూపాలపల్లి నియోజకవర్గ కేటీఆర్ సేన అధ్యక్షులు పిన్నింటి మనిదీప్ రావు జిల్లా అధ్యక్షులు వీసం భారత్ రెడ్డి తదితరులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షునిగా సిరంగి రమేష్





**జయశంకర్ భూపాలపల్లి, జూన్ 16 (పీపుల్స్ డైరీ) :** వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా సిరంగి రమేష్ (జడ్.పి.హెచ్.ఎస్ మహదేవపూర్ బాయ్స్), ప్రధాన కార్యదర్శిగా గట్టి కొప్పుల సురేష్ కుమార్ (జడ్పిహెచ్ఎస్ మడతపల్లి) ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి తమ్మనవేని రాజయ్య, జి.విజిత తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్లు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు అందరూ ఏకగ్రీవంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను ఎంపిక చేయడం పట్ల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సిరంగి రమేష్ మాట్లాడుతూ ఈ అధ్యక్ష పదవి తనలో మరింత బాధ్యత పెంచిందని జిల్లాలో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్లకు గాని పీఈటీలకు గాని ఏ సమస్య వచ్చినా పరిష్కరించటంలో ముందుంటానని హామీ ఇచ్చారు. క్రీడారంగంలో జిల్లాను అగ్రస్థానం లో నిలపడమే తమ లక్ష్యమని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిరంగి రమేష్ గట్టి గొప్పల సురేష్ మాట్లాడారు.

# సైదోని గడ్డ తండా ప్రజల సమస్యలు పరిష్కరిస్తా!

## ఎంపీ ఈటల రాజేందర్



**మేడ్చల్, జూన్ 16 (పీపుల్స్ డైరీ) :** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని సైదోని గడ్డ తండాల సమస్యలు పరిష్కరిస్తానని మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని సైదోని గడ్డ తండాను ఎంపీ ఈటల రాజేందర్ సోమవారం సందర్శించారు. గ్రామంలో పర్యటిస్తూ తాండలోని అంగ న్వాడి కేంద్రాలను డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నగరానికి కూత వేటు దూరంలో ఉండి రోడ్డు మీద నుండి లోపల రావడానికి స్ట్రీట్ లైట్లు లేక తండా ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. అనేక సంవత్సరాలుగా ఈ గ్రామంలోని మురికి నీళ్లను పంట పొలాలకు తరలి స్తున్నారని, ఆ నీళ్ల పారుతుంటే దుర్గంతో వరి కోసే సమయంలో వరి కోత మిషిన్లు కూడా రావడం లేదని తండా వాసులు వాపోయారు. మురికి కాల్వల సమస్య తీర్చాలని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారని పేర్కొన్నారు. ఈ సమస్య లను త్వరలో పరిష్కరిస్తానని తెలిపారు. అంతకుముందు ఎంపీ ఈటల రాజేందర్ సైదోని గడ్డ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నందా రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి, మాజీ రూరల్ అధ్యక్షుడు విక్రం రెడ్డి, సీనియర్ నాయకులు నా రెడ్డి నందరెడ్డి ఎల్లంపేట మున్సిపల్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, మాజీఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్, నాయకులు మోహన్ రెడ్డి హైమావతి షామీర్పేట్ మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, నరసింహారెడ్డి, జాకట ప్రేమ్ దాస్, వంశీ రెడ్డి, రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిల్లులు చెల్లించడం లేదని పనుల నిలిపివేత



**గణపురం, జూన్ 16 (పీపుల్స్ డైరీ):** మండలంలోని ధర్మారావు పేట రెవెన్యూ గ్రామ శివారులోని ఓసి త్రీలో పనులు నిర్వహిస్తున్న ఎస్వీఈసీ మైనింగ్ కన్స్ట్రక్షన్ ఏజెన్సీకి సింగరేణి యాజమాన్యం సకాలంలో బిల్లులు చెల్లించడం లేదంటూ సోమవారం సంబంధిత ఏజెన్సీ ఓసిత్రీ పనులను నిలిపివేశారు. దీంతో నిలిచిపోయిన 4 వేల టన్నుల మట్టి తవ్వకాలు నిలిచిపోవడంతో పాటు,3వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి ఆగిపోయింది. పనుల నిలిచివేతతో సింగరేణి సంస్థకు భారీ నష్టం వాటిల్లింది. ఏజెన్సీ ఆధ్వర్యంలో పనులు చేస్తున్న కార్మికులకు వేతనాలు అందించడం లేదని మంగళవారం నుండి సమ్మెకు వెళ్తున్న దృష్ట్యా ముందస్తుగా ఏజెన్సీ పనులు నిలిపివేయడం గమనార్హం. సింగరేణి యాజమాన్యం సంబంధిత ఏజెన్సీకి సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో అందులో పనిచేసే డ్రైవర్ లు,ఆపరేటర్ లు, ఇతర కార్మికులు రోడ్డున పడ్డారు.

# 18న మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్



**చిట్యాల, జూన్ 16 (పీపుల్స్ డైరీ) :** మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక లు ఈనెల 18 న బుధవారం రోజు చిట్యాల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తు న్నామని మండల విద్యాధికారి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక కన్వీనర్ కొడెపాక రఘుపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న హకీంపేట కరీంనగర్ అదిలాబాద్ క్రీడా పాఠశాలలో చిట్యాల మండలంలో ఉన్న బాల బాలికలు క్రీడా పాఠశాలలో 4వ తరగతి అడ్మిషన్ కొరకు 1-9 -2016 నుండి 31-08 -2017 మధ్యలో జన్మించిన బాల బాలికలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న క్రీడా పాఠశాలలలో అడ్మిషన్ కొరకు చిట్యాల ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున ఉదయం 9 గంటలకు ఎంపికలు జరుగుతాయని తెలిపారు. ఇది క్రీడల్లో రాణించాలనుకునే వారికి ఒక సువర్ణ అవకాశంగా తీసుకోవాలని మాట్లాడడం జరిగింది. ఈ క్రీడా పాఠశాలల అడ్మిషన్ల ఎంపికలో షటిల్ రన్ మెడిసిన్ బాల్ వర్టికల్ జంప్ 800 మీటర్ల పరుగు ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ స్టాండింగ్ బ్రాడ్ జంప్ ఎత్తు మరియు బరువు విభాగాలలో పరీక్షలు నిర్వహించి ఎంపికలు చేస్తామన్నా రు. ఈ మండల స్థాయి క్రీడా పాఠశాలల ఎంపికల కోఆర్డినేటర్ ఫిజికల్ డైరెక్టర్ సూదం సాంబమూర్తి మాట్లాడుతూ ఈ ఎంపికల్లో పాల్గొనే విద్యార్థులు జనన ధ్రువీకరణ పత్రాలు స్టడీ సర్టిఫికెట్లు తీసుక రావాలన్నారు. వివరాల కొరకు 9966992295 నెంబర్లో సంప్రదించాలన్నారు.

# రాష్ట్ర కాంగ్రెస్ నేతలను కలిసిన బాలమురళీకృష్ణ (చిన్న ముదిరాజ్)

**పటాన్చేరు, జూన్ 16 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా బాలమురళీకృష్ణ (చిన్న ముదిరాజ్)సోమవారం పిసిసి చీఫ్ మహేష్ గౌడ్, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పార్టీ పెడుతున్న పథకాలను ప్రజలు వద్దకు తీసుకువెళ్లాలని పిసిసి మహేష్ కుమార్ చిన్న ముదిరాజ్ కు సూచించారు. అలాగే దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ పార్టీని మరింత బలపరిచేలా ప్రతి కార్యకర్త బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.అనంతరం వారు బాలమురళీకృష్ణ (చిన్న ముదిరాజ్) శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్ గౌడ్, ఓబీసీ జిల్లా చైర్మన్ మావీన్ గౌడ్, రుద్రారం సాయి వర్మ, చింటూ విజయ్, శేఖర్, శ్రీనివాస్, సంతోష్, దేవా తదితరులు పాల్గొన్నారు.





# సమిష్టి సహకారంతో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం

## శివానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన

**పటాన్చెరువు, జూన్ 16 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులతో పాటు స్థానిక పరిశ్రమల సహకారంతో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.జిన్నారం మండలం శివానగర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో 50 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న అదరపు తరగతి గదుల నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ సంస్థల సహకారంతో ఆధునిక వసతులతో నూతన పాఠశాలల భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాల కోసం శివానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరో రెండు అదనపు అంతస్తుల నిర్మాణానికి న్యూ ల్యాండ్ పరిశ్రమ కోటి రూపాయలు అందించేందుకు అంగీకరించిం దని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, న్యూ ల్యాండ్ పరిశ్రమ ప్రతినిధులు డి.వి.రెడ్డి, రాజు, గ్రామ మాజీ ప్రజాప్రతి నిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీరన్న దేవాలయ కమిటీ అధ్యక్షునిగా కోరే కృష్ణ




**కరీమాబాద్, జూన్ 16 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ నగరంలో గల కరీమాబాద్లో సోమవారం రోజున శ్రీ బీరన్న గుడి ఆవరణలో కురుమ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ బీరన్న స్వామి ఆలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా కోరే కృష్ణ, ఉపాధ్యక్షులు కడారి కృష్ణ ప్రధాన కార్యదర్శి మురికి రాజు సహాయ కార్యదర్శి దయ్యాల సుధాకర్ కోశాధికారి నరిగ లక్ష్మణ్ ముఖ్య సలహాదారులు కంకల మల్లేశం మండల కొమురెల్లి కోరే కుమారస్వామి బండారి రాజేశ్వర్ ఆర్గనైజర్స్ నంద నవీన్ కొట్టే సదానందం గుట్ట మల్లేశం కార్యవర్గ సభ్యులు కంచ తిరుపతి వాసూరి శ్రీనివాస్ ఎమ్మె వేణు కోరే రమేష్ అన్న శ్రీనివాస్ మురికి చిన్న రవి కంచ మెట్టయ్య కొమ్ము రాజు కాటం సతీష్ బండారి మల్లేశం కుల పెద్దలు మండల రాజు దయ్యాల పురుషోత్తం సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కుల పెద్దలు, కురుమ కులస్తులు హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన కమిటీ సభ్యులు కురుమ కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

# హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ కార్యాలయాన్ని ప్రారంభించిన డా.సత్యం శ్రీరంగం



**నిజాంపేట్, జూన్ 16 (పీపుల్స్ డైరీ) :** బాచుపల్లిలో నూతనంగా ఏర్పాటుచేసిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ 7వ బ్రాంచ్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి, నేరేడ్కో తెలంగాణ ఉపాధ్యక్షుడు డా.సత్యం శ్రీరంగం ముఖ్య అతిధిగా విచ్చేసి కార్యాలయాన్ని ప్రారంభించి, జ్యోతి ప్రజ్వల చేశారు. ఈ సందర్భంగా డా.సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కొత్త శాఖ మంచి సేవలతో వినియోగదారులకు నమ్మకమైన సేవలందిస్తూ, వ్యాపార అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బాచుపల్లి బ్రాంచ్ విజయవంతంగా ముందుకెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రాంతీయ వ్యాపార అధిపతి మేరీ విక్టోరి యా జార్జ్, బ్రాంచ్ హెడ్ సంతోష్ రెడ్డి,బ్రాంచ్ క్రెడిట్ మేనే జర్ గంట శ్వేత,మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల కబ్జాలపై చర్యలు తీసుకోవాలి

## సామాజిక సంఘ సేవ కార్యకర్త ఆకుల సతీష్




**కుత్బుల్లాపూర్, జూన్ 16 (పీపుల్స్ డైరీ) :** దుండిగల్ మండలం, భౌరంపేట గ్రామంలో సర్వేనెంబర్ 166/15 నందు 4.08 ఎకరాల లావణ్య పట్టా భూమి బొద్దుల లక్ష్మయ్య, నరేష్,మహేష్ అనే వ్యక్తులకి ప్రభుత్వం కేటాయించారు.ఈ సర్వే నెంబర్లో మన్యం సత్యనారాయణ అనే వ్యక్తి రెవెన్యూ ఎన్వోసీ లేకుండా,ప్రభుత్వ భూమిలో గెస్ట్ హౌస్ నిర్మాణం పై,మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన, నామమాత్రంగా కూల్చివేసిన రెవెన్యూ అధికారులు.అదేవిధంగా హైకోర్టు నుంచి గెస్ట్ హౌస్ ఆక్రమణ నిర్మాణదారులకి కు అనుకూలంగా తీర్పు వచ్చేవరకు చర్యలు తీసుకోకుండా, ఆలస్యం చేస్తున్న తహశీల్దార్ మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకోవాలని,మరియు లావణ్య పట్టాదారులు కాకుండా,మన్యం సత్యనారాయణ లావణ్య పట్టా భూమిలో నిర్మాణాలపై,ఏవిధంగా చర్యలు తీసుకోవద్దని, కోర్టుకు వెళ్లడం ఎలా జరుగుతుందని,తక్షణమే లావణ్య పట్టా భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, ప్రజావాణిలో కలెక్టర్ మన్య చౌదరికి ఫిర్యాదు చేశారు.అదేవిధంగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి నందు సర్వే నెంబర్ 283లో పత్తికుంట ఎఫ్టిఎల్ నందు సప్తపది ఫంక్షన్ హాల్ మరియు ఎస్సార్ కాలేజ్ భవనాలు ఆక్రమించుకొని నిర్మించడం కాకుండా, చెరువులో రోడ్డు వేయడం పై ఫిర్యాదు చేయడమే కాకుండా,2021 లో సప్తపది ఫంక్షన్ హాల్ని రెవెన్యూ, ఇరిగేషన్,పోలీస్ అధికారుల సమక్షంలో సీజ్ చేసిన, అక్రమంగా సీజ్ తొలగించిన ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంపై, కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విధంగా ఒక వైపు లావణ్య పట్టా భూమి, మరొకవైపు పత్తికుంట చెరువు ఆక్రమణ పై పూర్తి ఆధారాలతో ప్రజావాణి నందు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, అరుణ్ రావు, చందు, పూర్ణచంద్రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రుద్ర చండిహోమంలో తెల్ల హరికృష్ణ



**కూకట్పల్లి, జూన్ 16 (పీపుల్స్ డైరీ) :** ఐడియల్ రంగాధముని చెరువు రోడ్ లో ఉన్న (పాప గుడి) శ్రీ పాప నాశేశ్వరా దేవాలయంలో జరిగిన,రుద్ర చండి హోమం కార్యక్రమానికి,ఆలయ కమిటి ఆహ్వానం మేరకు, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్ట్ తెల్ల హరికృష్ణ పాల్గొన్నారు. పాప నాశ్వశ్వర స్వామి రుద్రాభిషేకంలో,పార్వతి దేవి అమ్మవారి గుడిలో,ప్రత్యేక పూజ కార్యక్ర మంలో పాల్గొని,తీర్థ ప్రసాదాలను తీసుకొని అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితో పాటు భాశెట్టి నర్సింగ్ రావు, సప్పిడి వెంకటేష్,సప్పిడి భాస్కర్,సప్పిడి వినోద్, సప్పిడి విశ్వనాథ్,నరేందర్, రామ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రైతు నేస్తం



**గణపురం,జూన్ 16 (పీపుల్స్ డైరీ):** పంటల సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించేందుకు రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని రైతు వేదిక, చెల్పూర్ గ్రామంలోని రైతు వేదికలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సైంటిస్టులు, అధికారులతో రైతులు నేరుగా సంభాషించారు. రైతు నేస్తంతో ఆదర్శరైతుల అనుభవాలు, కొత్త పంటల సాంకేతికతపై చర్చించేందుకు అవకాశం కల్పించారు. ముఖాముఖి కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్,మండల వ్యవసాయ శాఖ అధికారి దేశ బోయిన ఐలయ్య, ఏఈఓ పవన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 19న చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

## జిల్లా సీనియర్ నాయకులు చంద్రమౌళి మాదిగ

**చిట్యాల, జూన్ 16 (పీపుల్స్ డైరీ) :** ఈనెల 19న హైదరాబాద్ నాగోల్ లోని శుభం కన్వెన్షన్ హాల్ లో విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సన్మాన సభ నిర్వహించడం జరుగుతుందని అందుకోసం జిల్లాలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారం పొందిన సందర్భంగా ఈనెల 19న విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో వికలాంగులు పెద్ద ఎత్తున సన్మానం చేయబోతున్నారని తమకు సమాజంలో ప్రత్యేక గుర్తింపును తీసుకొని వచ్చి అనేక హక్కులను సాధించి పెట్టిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పట్ల కృతజ్ఞత భావంతో వికలాంగులు ఈ సన్మాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వారికి చేయూతనందిం చాల్సిన బాధ్యత ఎమ్మార్పీఎస్ మరియు అన్ని అనుబంధ సంఘాల నాయకుల మీద ఉంది కనుక మన జిల్లా మండల స్థాయిలో ఎదిగిన నాయకులు నాయకురాలు తక్షణమే తమ సొంత గ్రామాలలోని వికలాంగులను సమన్వయం చేసి వాహనం ఏర్పాటు చేసి వారిని పెద్ద ఎత్తున జాగ్రత్తగా హైదరాబాద్ కు తరలించాలని వివిధ మండలాలలో ఇన్చార్జులుగా కొనసాగుతున్న వారు ఫోన్లో ద్వారా తమ సొంత గ్రామాలలోని వికలాంగులతో మాట్లాడి హైదరాబాద్ కు తరలించే విధంగా అన్ని రకాల బాధ్యతలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ నియోజకవర్గ ఇన్చార్జి అంతడుపుల సురేష్ మాదిగ జిల్లా సీనియర్ నాయకులు బట్టువిజయకుమార్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు మేకల రమేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ, ఎమ్మెస్పి మండల అధ్యక్షులు ఎర్ర భద్రయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సిరిపంగ చంటి మాదిగ మండల ప్రధాన కార్యదర్శి ఓనపాకల కుమార్ మాదిగ, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు అంతడుపుల చందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# కో ఆర్డినేటర్లకు దరఖాస్తులు అందజేసిన నర్సారెడ్డి భూపతి రెడ్డి

**కుత్బుల్లాపూర్, జూన్ 16 (పీపుల్స్ డైరీ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో,నియోజకవర్గ కో ఆర్డినేటర్లు పారిజాత నరసింహ రెడ్డి,దుర్గం భాస్కర్,జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో,మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్తో కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న డివిజన్ కమిటీలు,మున్సిపల్ కమిటీలు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని,పదవుల భర్తీ గురించి ఆశావహులతో సమావేశం నిర్వహించి,నియోజకవర్గ కో ఆర్డినేటర్లకు నాయకులు ఇచిన దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ, ఏఐసీసీ మరియు టీపీసీసీ ఆదేశాల మేరకు నియమించబడే నాయకులు పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తూ రానున్న స్థానిక ఎన్నికలలో పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

# తలపై దాడి చేసిన ఇద్దరిపై కేసు నమోదు

**మొగుళ్ళపల్లి, జూన్ 16(పీపుల్స్ డైరీ) :** మండలంలో రైతుకు చెందిన వ్యవసాయ భూమిలోని జీలుగు మొక్కలను ఇద్దరు వ్యక్తులు ధ్వంసం చేసి రైతును గాయపరిచిన ఘటనకు సంబంధించి. మొగుళ్లపల్లి ఎస్సై బొరగల అశోక్ అందించిన సమాచారం మేరకు. మొగుళ్లపల్లి మండలం ఎల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు మొర్రి కుమారస్వామి మొర్రి ఐలయ్య, అన్న అయినటువంటి మొర్రి కుమారస్వామి కి చెందిన వ్యవసాయ భూమిలోని జీలుగు మొక్కలను. తమ్ముడు మొర్రి ఐలయ్య, తన భార్య మొర్రి మౌనిక ఇద్దరు కలిసి మొర్రి కుమారస్వామి కి చెందిన వ్యవసాయ భూమిలోని జీలుగు మొక్కలను గుంటుక్కు కొట్టి ధ్వంసం చేశారు. దీనితో అన్న మొర్రి కుమారస్వామి భూమిలోని జీలుగు మొక్కలను ఎందుకు ధ్వంసం చేస్తున్నావని ప్రశ్నించగా తమ్ముడు మొర్రి ఐలయ్య కర్రతో తలపై కొట్టగా తీవ్ర గాయమైంది. దీనితో మొర్రి కుమారస్వామి మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై కి ఫిర్యాదు చేయగా వివిధ సెక్షన్ల ప్రకారం నిందితులపై కేసు నమోదు చేసినట్లు మొగుళ్ళపల్లి ఎస్సై బొరగల అశోక్ తెలిపారు.

పీపుల్స్ డైరీ
కరీంనగర్
మంగళవారం, 17 జూన్ 2025
సంపుటి : 15, సంచిక : 45


## ప్రైవేట్ విద్యాసంస్థలలో
# ఫీజుల దోపిడీ నియంత్రణ చేయాలి



**సంగారెడ్డి జూన్ 16( పీపుల్స్ డైరీ) :-** సంగారెడ్డి జిల్లా బిసి యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన అనంతరం ప్రైవేట్ విద్యాసంస్థలలో జరుగుతున్న ఫీజుల దోపిడీ మరియు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ అక్రమంగా అమ్ముతున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని సంగారెడ్డి జిల్లా బీసీ సంఘము అధ్యక్షులు వినోద్ అన్నారు, అధిక ఫీజులవసూలు చేస్తున్న ప్రవేట్ పాఠశాలలపైనకఠినమైన చర్యలుతీసుకుంటామని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ స్పందించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మన్నె వినోద్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాయికోటి రాజు, జిల్లా విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి నవీన్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా
# ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదుల స్వీకరణ

**ఫిర్యాది సమస్య తక్షణ పరిష్కారానికి యస్.హెచ్.ఓలకు**
**పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్**



**సంగారెడ్డి,జూన్16(పీపుల్స్‌డైరీ):-** సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లాఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను ఓపిగకగావిని, వారి ఫిర్యాదులనుస్వీకరించారు. ఫిర్యాదిసమస్యతక్షణపరిష్కారంకోసంసంబంధిత యస్. హెచ్. ఓ.లకు ఫోన్ ద్వారా మాట్లాడి,వారి సమస్యస్థితిని అడిగితెలుసుకున్నారు. చట్టప్రకారం కేసులను పరిష్కరించాల్సిందిగా యస్. హెచ్. ఓ. లకు సూచనలు చేయడం జరిగింది. జిల్లా ప్రజలు తమ సమస్యకు పరిష్కారం దొరకని సందర్భంలో నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయంలేకుండా,ఎలాంటి పైరవీలకు తావులేకుండా స్వచ్ఛంధంగా జిల్లాపోలీసు కార్యాలయ సేవలను వినియోగించుకోవాలని, సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరిం చేందుకు, పోలీసు శాఖ ప్రజలకు మరింత దగ్గరయ్యేలా ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లాప్రజలు ఈఅవకాశాన్ని వినియోగించు కోవాలసిందిగా ఎస్పీ సూచించారు.

# అమృత్ కాల్ అభియాన్ సంబరాలు

**దేశ ప్రధానిగా మోడీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న**
**సందర్భంగా పలు మొక్కలు నాటిన బిజెపి నాయకులు**
**నరేంద్ర మోడీ పాలనలో భారత దేశంఅన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తుంది**
**బిజెపి పుల్కల్ మండల అధ్యక్షులు నవీన్**



**సంగారెడ్డి జూన్ 16(పీపుల్స్‌డైరీ) :-** పుల్కల్ అమృత్ కాల్ సంబరాలు పుల్కల్ మండలంలో ఘనంగా ఆ పార్టీ నాయకులు జరుపుకున్నారు గడిచిన 11 సంవత్సరాలలో నరేంద్ర మోడీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తరుణంలో భాజపా నాయకులు దేశవ్యాప్తంగా అమృత్ అభియాన్ సంబరాలను ఘనంగా జరుపుకుంటున్నారు ఇందులో భాగంగా సోమవారం నాడు పుల్కల్ మండల పరిధిలోని ముదిమాణిక్యం గ్రామంలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో పలు రకాల మొక్కలను నాటి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు అనంతరం స్థానిక విలేకరులతో బిజెపి మండల అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ 11 సంవత్సరాల కాలంలో మోడీ నేతృత్వంలో దేశం అగ్ర రాజ్యాల సరాసనా నిలిచిందని ఆయన అన్నారు భారతదేశ అభివృద్ధిని పరుగులు పట్టిస్తున్న నరేంద్ర మోడీ గారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు అంతేకాకుండా శత్రు దేశా లు మన దేశంపై కన్నెత్తి చూడకుండా ఉలిక్కిపడేడ ఆపరేషన్ సింధూర్ విజయం కావడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు సబ్ క సాత్ సబ్ క వికాస్. అన్నా నివాదంతో కొన సాగుతున్న వివాదంతో అన్ని వర్గాల వారికి సమాన న్యాయం జరిగే విధంగా తమ మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నవీన్ ఉపాధ్యక్షులు నర్సింలు మాజీ డైరెక్టర్ బ్యాతాలు గ్రామ మాజీ ఉపసర్పంచ్ చంద్రారెడ్డి. ఓబిసి మండల అధ్యక్షులు సంతోష్ కుమార్ విజయ్ కుమార్ పలు గ్రామాల

# పంటనష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి**




**గోవిందరావుపేట,జూన్16( పీపుల్స్‌డైరీ) :** వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని రైతు సంఘం ములుగుజిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ప్రధమంగా మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించడం జరిగింది, అనంతరం పలు డిమాండ్లతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు, అనంతరం ప్రజల్నిదేశించి వెంక రెడ్డి మాట్లాడుతూ గత ఏప్రిల్ నెలలో కురిసిన భారీ వర్షాలకు లక్నవరం సరస్సు కింద ఖరీఫ్ వరి పంట వేసిన రైతుల వారి ధాన్యం 50 నుండి 60 శాతం దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు, కూడిన గోవిందరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజున ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాని ఉద్దేశించి రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ గత ఏప్రిల్ మే నెలలో కురిసిన భారీ వర్షాలకు వడగండ్ల వానకు మండలంలోని పొలాలన్నీ 50 నుండి 60 శాతం దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం నష్టపరి హారం ప్రకటిoచి వ్యవసా య శాఖ అధికారులచే సర్వేలు చేసి నివేదికలు ప్రభుత్వానికి పంపించడం జరిగిందన్నారు, ప్రభుత్వం ములుగు జిల్లాకు 2993 ఎకరాలగాను 5.72 లక్షలు మంజూరు చేసిన రైతుల బ్యాంకు ఖాతాల్లో జమకాదన్నారు. ఖరీఫ్ సీజన్లో పెట్టుబల సీజను ఆరంభమైనప్పటికీ రైతులకు నష్టపరిహారం తక్షణ మేజమ చేయాలన్నారు, అంతే కాకుండా యాసింగిలో సన్నధాన్యానికి రైతులకు ఇప్పటి వరకు ఎవరికీ బోనస్ ఖాతాలో జమ కాలేదని రైతుల ఖాతాల్లో జమ చేయాలిని. ప్రభుత్వం రైతు భరోసా రాష్ట్రంలో కాస్తు చేస్తున్న భూములన్నిటికీ రైతు భరోసా ఇస్తానని గతంలో ప్రభుత్వం మూడు ఎకరాల లోపు రైతులకే రైతు భరోసా ఇచ్చింది. కనీసం 10ఎకరాలు రైతుకు రైతు భరోసా ఇవ్వాలని, అంతేకాకుండా రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని ఈ ఖరీఫ్‌లో నకిలీ విత్తనాలను ఎరువు పురుగు మందులను అరికట్ట లని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గుండు రామస్వామి, తీగల ఆదిరెడ్డి, సోమ మల్లారెడ్డి, అంబాల మురళి,గుండు లెనిన్,మోపిదేవి, సమ్మయ్య, బిక్షం, కుంట పుల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పలువురురైతులు పాల్గొన్నారు,

## సీపీఐ హుస్నాబాద్ పట్టణ
## సహాయ కార్యదర్శిగా జనగాం రాజ్ కుమార్ ఎన్నిక



**హుస్నాబాద్, జూన్ 16, (పీపుల్స్ డైరీ)**సోమవారం రోజున జనగాం రాజ్ కుమార్ పట్టణ సహాయ కార్యదర్శిగా ఎన్నికైన సందర్బంగా మాట్లాడుతూ..తన ఎన్నికకు సహకరించిన సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డి కీ మరియు సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపే మల్లేష్ కు కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అదేవిదంగా వారిపై పెట్టిన బాధ్యతలను పట్టణ ప్రజల సమస్యలపై ఇలా స్పందించారు.పట్టణ ప్రజల సమస్యల పై నిరంతరం ఉద్యమిస్తామన్నారు.హుస్నాబాద్ మున్సిపల్ కేంద్రంగా పేరుకే దిన దిన అభివృద్ధి చెందుతున్న పట్టణ కేంద్రమె కానీ ఇక్కడ పేద ప్రజల ఆకలి గోసలు మాత్రం కుటుంబాల్లో నిరంతరం కన్నీటిని ఉబికిస్తూ కాలం వెళ్ళదిస్తున్న తీరును జనగాం రాజ్ కుమార్ మాటల్లో ఉద్వేగ భరింతంగా వెల్లడించడం జరిగింది. పట్టణ పేదవారు రెక్కల కష్టం చేసుకోని బుక్కెడు బువ్వ తినే పని దొరక్క పోవడం పట్ల జనగాం రాజ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా పట్టణం లోని పేద ప్రజలకు బ్రతుకు దెరువు చూపే విదంగా"ఉపాధి" హామీ పథకము అమలు చేసేలా ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ చూపి హుస్నాబాద్ పట్టణంలోని పేద వారికీ బ్రతుకు దెరువు చూపాలని కోరారు. పేదల పక్షాన సీపీఐ ఎర్ర జండా ఎప్పుడు అండగా ఉంటుందని వారి హక్కుల పరిష్కారం కోసం పోరాడుతుందని సీపీఐ పట్టణ సహయ కార్యదర్శి జనగాం రాజ్ కుమార్ ఒక్క ప్రకటనలో తెలియజేసారు.

# కొత్త రైతులు దరఖాస్తు చేసుకోండి



**వీణవంక జూన్ 16( పీపుల్స్ డైరీ)** రైతులకు శుభవార్త వానాకాలం(ఖరీఫ్) 2025లో కొత్తగా రైతు పట్టాపాస్ పుస్తకం పొందిన రైతులు (కటాఫ్ 05.06.2025 వరకు ధరణి/భూ భారతి లో నమోదైన పట్టాలు)రైతు భరోసా కొరకు దరఖాస్తులు చేసుకోవచ్చు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రైతులు కింద ఇచ్చిన డాక్యుమెంట్స్ సంభందిత ఏ ఈ ఓ కు సమర్పించాలి.

1. రైతు భరోసా అప్లికేషన్ ఫారం
2. పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్
3. ఆధార్ కార్డు జిరాక్స్
4. బ్యాంక్ అకౌంట్ జిరాక్స్

గతంలో నమోదు అయిన రైతులు కొత్తగా ఎటువంటి దరఖాస్తులు ఇవ్వవలసిన అవసరం లేదు. రైతులు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఈ నెల 18-06-2025 వరకు చేసుకోవచ్చు. వ్యవసాయశాఖ ఆధ్వర్యం లో రైతు నేస్తం కార్యక్రమం.కోహెడ జూన్ 16 (పీపుల్స్ డైరీ)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా బస్వాపూర్ రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీక్షిస్తున్న అధికారులు ఏఈఓ, వ్యవసాయశాఖ అధికారులు ఏయంసి వైస్ చైర్మన్, డైరెక్టర్లు, బస్వాపూర్ గ్రామప్రజలు,కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సర్కార్ బడుల్లో చదివే
# పేదింటి పిల్లలకు స్కాలర్‌షిప్ ఛాన్స్..

**అమరావతి,జూన్16(పీపుల్స్‌డైరీ) :** కేంద్ర ప్రభుత్వం యేటా ఆర్థికంగా వెనుక బడిన వర్గాలకు చెందిన ప్రతిభా వంతులైన విద్యార్థులకు నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ అందిస్తున్న సంగతి తెలిసిందే. 2025-26 విద్యా సంవత్సరానికి కూడా ఈ పథకా న్ని అమలు చేసేందు కు నోటిఫికేషన్ విడుదల చేసింది. 8వ తరగతి తర్వాత విద్యార్థుల డ్రాప్‌ఔట్ కాకుండా నివారించి, వారిని చదువుకునేందుకు ప్రోత్సహించడం, ప్రాథమిక విద్యను కొనసాగించడమే లక్ష్యంగా కేంద్ర సర్కార్ ఈ పథకాన్ని




అమలు చేస్తుంది. అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ విధానంలో ఆగస్టు 31,2025వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చు.నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్‌కు సంబంధించిన ఇతర వివరాలు ఈ కింద చెక్ చేసుకోవచ్చు.ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ పాఠశాలల్లో, స్థానిక సంస్థల పాఠశాలల్లో 2025-26విద్యా సంవత్సరం 8వతరగతి చదువుతూ ఉన్న విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.3.50 లక్షలకు మించకుండా ఉండాలి.7వ తరగతిలో కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలి.ఎస్సీ/ఎస్టీ విద్యార్థులు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తే సరిపోతుంది. ఈ పథకానికి ఎంపికైన లక్ష మంది విద్యార్థులకు నెలకు రూ.1000 చొప్పున ఏడాదికి మొత్తం రూ.12000స్కాలర్‌షిప్‌గా అందిస్తారు. తొమ్మిదోతరగతి నుంచి ఇంటర్మీడి యట్ పూర్తిచేసే వరకు ఉపకారవేతనం లభిస్తుంది.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేట్
## పాఠశాలాల్లో ఉచిత విద్యను అందించాలి

**తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఎన్యుజే ఇండియా.**



**కేసముద్రం జూన్ 16 (పీపుల్స్ డైరీ) :** మహబూబాబాద్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రయివేట్ పాఠశాలల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించి ఉచిత విద్యను అందించాలి అని,మహబూబాబాద్‌జిల్లా



కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు తెలంగాణాస్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లా నేతలతో కలసివినతిపత్రం అందించిన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిర్రగోనిఉదయ్‌ధీర్ మాట్లాడుతూ...రాత్రానకాపగలనకనిరంతరంవార్తల కోసం తిరుగుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా అందరి శ్రేయస్సు కోసం పాటుపడే జర్నలిస్టులకు ప్రభుత్వం కనీస సౌకర్యాలు తప్పకుండా కల్పించాలని, మహబూ బాబాద్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు అన్ని ప్రయివేటు పాఠశాలల్లో ఉచిత విద్యా భోధన అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు,జిల్లా విద్యా శాఖా అధికారి రవీందర్ రెడ్డికి వినతి పత్రం అందించామని తెలిపారు. ఇటీవల తమ ఎన్యుజే ఇండియా పోరాటంతో ములుగుజిల్లా కమిటీ అక్కడిజర్నలిస్టులపిల్లలకు వందశాతం ఫీజు రాయితీ కల్పించిన సంగతి గుర్తు చేస్తూ కాపీ వినతిపత్రానికి జత చేసినట్లు కలెక్టర్, విద్యా శాఖాధికారి సత్వరం ఈవినతిపై సానుకూల స్పందన ప్రకటించాలని కోరారు. కార్య క్రమంలో డీపీఆర్వో రాజేంద్ర ప్రసాద్,జిల్లా టీయస్ జేయూ నేతలు గంధసిరి యాకంబ్రం పీపుల్స్‌డైరిరిపోటర్‌పోతుగంటిసతీష్,గాండ్లకిరణ్,జెల్లిశ్రవణ్,మల్లారపు నగేష్‌శెట్టివెంకన్న, మిట్టగడుపుల మహేందర్,తాడూరిఉమేష్‌శర్మ, కేసముద్రం మండల అధ్యక్షులు మంద విక్రం,కందుకూరి రాజేందర్,సతీష్,జన్నుశ్రీనివాస్,గొల్లపల్లిసురేష్ తదిరులు పాల్గొన్నారు

## కుంగ్ - ఫు కరాటే పోటీలలో
# రానిస్తున్న గ్రామీణ విద్యార్థులు

**గ్రామీణ స్థాయి నుండి నేషనల్ స్థాయి వరకు ఉత్తమ ప్రతిభ**
**స్కూల్ లెవల్ టాటా రత్న కప్‌లో న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థుల హావా**



**రంగారెడ్డి,జూన్ 16(పీపుల్స్ డైరీ):** గ్రామీణ స్థాయి నుండి ఏకంగా నేషనల్ స్థాయిలో పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ చాటుతున్నారు షాద్‌నగర్ న్యూపవర్ కుంగ్‌ఫు అకాడమీ విద్యార్థులు కసుకుర్తి రాహుల్, కసుకుర్తి చైతన్య,గౌండ్ల నిత్విక్ గౌడ్ లు..వివరాల్లోకి వెళితే షాద్‌నగర్ న్యూపవర్ కుంగ్‌ఫు అకాడమీకోచ, మాస్టర్స్ బాల్‌రాజ్ శిష్యరికంలో రాటు దదేలిన అహ్మద్‌ఖాన్ (బ్రూస్లీ) ఆధ్వర్యంలో శిక్షణపొందుతూ ప్రతి ఈవెంట్‌లో పాల్గొంటు డివిజన్ స్థాయి,జిల్లా స్థాయి నుండి ఏకంగా నేషనల్ స్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొని అనేక పథకాలు పొందటమే కాకుండా షిల్డ్‌లు సన్మానాలు పొందటం జరిగింది. ఇటీవలే నేషనల్ ఛాంపియన్‌లో కూడా పాల్గొని బంగారుపథకాలుకూడా పొందారు. ఇందులో ముఖ్యంగా అన్నదమ్ములు రాహుల్,చైతన్య లు,వీరితో పాటు గౌండ్ల నిత్విక్‌గౌడ్‌లు ఇటీవల నిర్వహించిన తెలంగాణ ఛాంపియన్ స్కూల్ లెవల్ టాటారత్న కప్‌లో పాల్గొని ఉత్తమప్రతిభ కనబరచ డంతో పాటు నిర్వాహకులు, స్కూల్స్,టీచర్స్,పేరెంట్స్ తోటి పోటి దారుల హృదయాల్లో చోటు సంపాదించారు. ఉత్తమంగా తీర్చిదిద్దిన మాస్టర్ అహ్మద్ ఖాన్‌ను ట్రైనర్‌బాల్ రాజ్, పేరెంట్స్, ఉపాధ్యాయులు,విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు, విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, కుంఫు కరాటే విద్య నేర్చు కోవడం వల్ల విద్యార్థులు, మానసికంగా, శారీరకంగా, ఆత్మస్థైర్యం కోల్పోకుండా మనోధైర్యంగా ఉంటారని తెలిపారు. విద్యార్థినికి శిక్షణ ఇచ్చినటువంటి న్యూ పవర్ కుంగ్-ఫు అహ్మద్‌ఖాన్‌లను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నారు.



# గిరిజన దర్బార్‌లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి

**ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ ఏటూర్ నాగారం**



**ఏటూరునాగారం,జూన్16 (పీపుల్స్‌డైరీ) :** సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) జరిగిన సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్ర ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్‌లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (25)దరఖాస్తులు ఐటీడీఏ పీవో కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది.లంబాడి తండ గ్రామం ఏటూర్ నాగారం మండల్ నుండి ఈ ఎస్ ఎస్ స్కీం నుండి లోన్ మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. కౌశెట్టి వాయి గ్రామం తాడ్వాయి మండలం నుండి పోడు భూమిలో వ్యవసాయం చేస్తుంటే ఫారెస్ట్ వారు ఇబ్బంది పెడుతున్నదాని గూర్చి దరకాస్తు చేసినారు. నాగారం గ్రామం భూపాలపల్లి మండలం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి ఆర్వో ఎఫ్ ఆర్ పట్టాలో సవరణ కోసం దరకాస్తు చేసినారు.పంతులుతండ, శ్రీరామగిరి గ్రామం నెల్లికుదురు మండలం మహబూబాబాద్ జిల్లా నుండి ఉద్యోగం ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. పర్వతగిరి గ్రామం వరంగల్ మండల్ వరంగల్ జిల్లా నుండి టిజిటి డబ్ల్యు ఆర్‌సి ఓ ఈ (గర్ల్స్)వరంగల్ కళాశాల లో ఖాళీగా ఉన్న ల్యాబ్ అసిస్టెంట్ పోస్టు నాకు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. ములుగు గ్రామం ములుగు మండల్ ములుగు జిల్లా నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం, ఆజం నగర్ శివారు యందు మా యొక్క ఉమ్మడి ఆస్తి కంపార్ట్మెంట్ నెం.335/175/1బి లో mll 1-30 గుం భూమిని నా పేరున పట్టా నమోదు చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. నరసింహ సాగర్ మంగపేట మండల్ నుండి మంగపేట మండలం లో ఉన్న ( వి ఎస్ ఎస్) ఫారెస్ట్ అటవీ శాఖ ద్వారా వేసిన కార్పోరేషన్ సంస్థ లో వేసిన జామాయిల్ తోట లు ను కటిన్గ్ మరియు కొనుగోలు చేయుటకు గాను 1996 జీవో ఎంఎస్ నెం. 66 పేసా గ్రామ సభ తీర్మానం మేరకే పనులు చేయాలి స్థానిక ఆదివాసి రతు కులిలకు జీవనోపాది కలిపించుట గూర్చి దరకాస్తు చేసినారు. మల్లూరు గ్రామం మంగపేట మండల్ నుండి ఇంటర్ సిఓ ఈ కాలేజి లో సిటు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.చల్పాక గ్రామం ఏటూర్ నాగారం మండల్ నుండి ఏ యు పి ఎస్ చాల్పాకలో సోషల్ సి ఆర్‌టిగా నియమించుట గూర్చి దరకాస్తు చేసినారు. గుమ్మడి దొడ్డి గ్రామం వాజేడు మండల్ నుండి పట్టా పాస్ బుక్ లో పేరు మార్చుట గూర్చి దరకాస్తు చేసినారు. బాల సముద్రం గ్రామం హన్మకొండ జిల్లా నుండి నా ఉద్యోగం హన్మకొండ జిల్లా నునిడ్ ములుగు జిల్లా కు డిప్యుటేషన్ చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. రొయ్యూరు గ్రామం ఏటూర్ నాగారం మండల్ నుండి పట్టా పాస్ బుక్‌లో పేరు మార్చుట గూర్చి దరకాస్తు చేసినారు. తాడ్వాయి మండల్ ములుగు జిల్లా నుండి ఏటూర్ నాగారం పరిదిలో ని స్కూల్స్ లలో కాలిగా ఉన్న సిఆర్‌టిపిఈటి పోస్ట్ ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. బంచరాయి తండ గ్రామం కురవి మండల్ మహబూబాబాద్ జిల్లా నుండి సి ఆర్ టిరెన్యువల్ చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. కొమురం భీమ కాలని గ్రామం వెంకటాపురం మండలం నుండి బూమి హక్కు పత్రాలు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. దామరవంచ గ్రామం గూడూరు మండల్ మహబూబాబాద్ జిల్లా నుండి ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ హై స్కూల్ (బాలికలు) గూడూరు స్కూల్‌కు బదిలి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. మొట్లగూడెం గ్రామం వాజేడు మండల్ నుండి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. పుసురు గ్రామం వాజేడు మండల్ నుండి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. బుపతి పురం గ్రామం కన్నాయిగూడెం మండల్ నుండి పామాయిల్ తోట వేయుటకు మొక్కలు వ్యవసాయ సోలార్ మోటార్ గ్రిప్ మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. చించుపల్లి గ్రామం మంగపేట మండల్ నుండి బ్యాంక్ ఎకౌంటు కి ఆధార లింక్ చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.మేడారం గ్రామం తాడ్వాయి మండల్ నుండి మేడారం పరిధిలోని నాలి రామచంద్రయ్య తండ్రి పెద్దులు పేరున పట్టా భూమిని సాగు చేసుకునుతుండగా అడ్డు పడుచున్నటువంటిగిరిజనేతరుడైనఏనగందుల నరసింహారెడ్డి (అలియాస్‌బాబురెడ్డి)పై తగుచెర్యలు తీసుకొనుట గూర్చి దరకాస్తు చీసినారు. వినాగేపల్లి గ్రామం మహాదేవపూర్ మండల్ జయశంకర్ భూపాలపల్లిజిల్లా ఆర్‌ఓఎఫ్ ఆర్‌అటవీ హక్కు దారుని పాసు పుస్తకం లో పరు మార్చుట గూర్చి దరకాస్తు చేసినారు.నాగేపల్లి గ్రామం మహాదేవపురం మండల్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి ఆర్ ఓ ఎఫ్ ఆర్ పాసుపుస్తకంలో పేరు మార్చుట గూర్చి దరకాస్తు చేసినారు.యాప చెట్టు తండ గ్రామం ఖానాపురం మండల్ వరంగల్ జిల్లా నుండి ఆర్ధిక సహాయం చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.భూపతి పురం గ్రామం కన్నాయిగూడెం మండల్ నుండి ఆర్ ఓ ఎఫ్ ఆర్పట్టా పాస్ బుక్ నెంబర్ ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. సర్వాయి గ్రామం కన్నాయి గూడెం మండల్ ములుగు జిల్లా నుండి వితంతు పెన్షన్ ఇప్పించుటగూర్చి దరకాస్తు చేసినారు. కార్యక్రమంలో జె.వసంతరావు,అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్, ఎం.రాజ్ కుమార్ పరిపాలన అధికారి, శ్రీ.క్రాంతి కుమార్ డిప్యూటి డి.ఎం.హెచ్.ఓ,ఏ. అనిల్ డిప్యూటి తహసిల్దార్ ఎస్.డి.సి., ఎస్. జెగన్ మోహన్ రెడ్డి ప్రిన్సిపాల్ ఆర్‌ఐటిఐ ఏటూరు నాగారం,శ్రీమతి.కే.వానిడి.ఎం.జి.సి.సి.సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్‌లో పాల్గొన్నారు.

# ఫారెస్ట్ సిబ్బంది, పోలీసులపై కర్రలతో దాడి చేసిన ఆదివాసీలు



**ఏటూరునాగారం,జూన్16 (పీపుల్ డైరీ)** భూమి కోసం భుక్తి కోసం గిరిజనులు పోరాటాలు చేయాల్సిన దుస్థితి నెలకొంది ములుగు ఏజెన్సీ లోనీ అటవీ ప్రాంతంలో గిరిజనులు నిర్మించుకున్న ఆవాసాలను కూల్చేందుకు వచ్చిన అటవీ, పోలీసు శాఖ సిబ్బందిపై కర్రలతో గిరిజనులు తరిమారు.స్థానిక గిరిజను లను గుర్తించి ఇళ్ళపై హక్కులు కల్పించాలని మంత్రి సీతక్కను ఆదివాసీలు ఈసందర్భంగా వేడుకున్నారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం రోహిర్ అటవిశాఖ పరిధిలో గత రెండేళ్ళుగా గుడిసేలు నిర్మించుకుని నివాస ముంటున్న ఆదివాసీల గుడిసెలను జేసిబీ, డోజర్‌ల సహాయంతో సోమవారం అటవీ, పోలీసు శాఖా అధికారులను తొలగించడంతో ఆదివాసులు కర్రలతో తరిమి కొట్టారు. మంత్రి సీతక్క నియోజక వర్గంలో రోజుకో చోట గిరిజనుల భూముల గొడవలు వెలుగోలోకి వస్తున్నాయి. గత వారం రోజుల క్రితంమండలంలోని రాయిబంధం గూడెంలో సోడి రమేష్ అనే రైతు భూమిలో మొక్కలు నాటాడానికి వెళ్ళిన అటవీశాఖ అధికారులను పోడు రైతు సోడిరమేష్ అధికారులను వేడుకొన్నాడు. అధికారులు వినకపోవ డంతో మనస్థాపానికి గురై ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మరవక ముందే మరో చోట గిరిజనుల గుడిసెలను తొలగించే ప్రయత్నం చేశారు. ఇళ్ళు లేని నిరపేద గిరిజనులు గత రెండేళ్ళుగా ఆవాసాలు ఏర్పాటు చేసుకుని నివాసముంటున్న రోహిర్ బీట్ పరిధిలోకి పోలీసు ప్రొటక్షన్‌తో అటవీశాఖా అధికారులు తమ సిబ్బందితో దాడులకు రావడాన్ని గిరిజనులు తీవ్రంగా వ్యతిరేకించారు. మేముగుంట, రెండుగుంటలలో నివాసానికి ఇళ్ళు ఏర్పాటు చేసుకున్నాము, కాని రాష్ట్రం కాని రాష్ట్రం చత్తీస్ఘాడ్ నుండి వలస వచ్చిన గొత్తికోయల మాదిరిగా ఎకరాలలో పోడు చేసుకోలేదని వారి మూలంగా ఓటు బ్యాంకింగ్ పెంచుకుంటు న్నారా అని స్థానిక గిరిజనులు మంత్రి సీతక్కను ప్రశ్నిస్తున్నారు. మా ఇళ్ళ స్థలాలపై అటవీశాఖఅధికారుల దాడులను వెంటనే ఆపివేయాలని లేదంటే ఉధ్యమాలకు తెరలేపుతామని ఆదివాసీలు మండిపడుతున్నారు. మంత్రి సీతక్క మా గిరిజనుల పై దయ చూపి మా ఇళ్ళకు హక్కులు కల్పించాలని ఈ సందర్భంగా వేడుకుంటున్నారు.



## ఎస్సైని కల్సిన వాడబలిజ సేవా సంఘం, బిజెపి నేతలు



**ఏటూరునాగారం జూన్ 16 (పీపుల్స్‌డైరీ):** ఏటూరునాగారంలో నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి ఎస్సై రాజ్‌కుమార్‌ని వాడబలిజ సేవా సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ములుగుజిల్లా, ఎటురునాగారం మండలం లోని నూతన బాధ్యతలు చేపట్టినటు వంటిఎస్ఐ రాజకుమార్‌ని



రాష్ట్రఉపాధ్యక్షులు.గారఆనంద్,రాష్ట్రనాయకులు.గార పోశాలు. జిల్లాఅధికార ప్రతినిధి,కాలరాంబాబు, మండల అధ్యక్షులు అంగాలవీరన్న,వాడబలిజ సేవా సంఘం. సభ్యులు. బొల్లె రాజబాబు,గార నవీను, కర్ల కలిశారు రవీందర్, బొల్లె రాజు, అదేవిధంగా బాధ్యతలు స్వీకరించిన ఎన్. రాజ్ కుమార్ నీ మర్యాదపూర్వకంగా బిజెపినాయకులు కలిశారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ జిల్లా విద్యాశాఖ అధికారి



**ఏటూరునాగారం జూన్ 16 (పీపుల్స్ డైరీ):** ములుగు జిల్లాలో డిఈఓ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడిచేసి ప్రభుత్వ ఉపాధ్యాయుని వద్దలంచం తీసుకుంటుండగాజిల్లా విద్యా శాఖఅధికారి జి పానినితో పాటుకార్యాలయ ఉద్యోగిదిలీప్‌నుపట్టుకున్నారు. కన్నాయి గూడెం మండలానికి చెందిన ఓప్రభుత్వ ఉపాధ్యాయుడు గత సంవత్సరం అనారోగ్యం కారణంగా సెలవుతీసుకున్నాడు.సెలవు తీసుకున్న అనంతరం విధుల్లో చేరేందుకు పోస్టింగ్ ఇవ్వాలని డిఈఓను కోరడంతో 25వేల లంచం డిమాండ్ చేశారు. దీంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఏసీబీఅధికారులను ఆశ్రయించాడు.సోమవారం ములుగుజిల్లా కేంద్రంలోని డీఈఓకార్యాలయంలో డిఈఓతో పాటుకార్యాలయ ఉద్యోగికి రూ.20 వేలనుఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని కేసు నమోదు చేశారు.

# మోకాలు లోతు గుంతలు.. జర్రున జారుతున్న రోడ్డు





**అసంపూర్తిగా బీటి రోడ్డు...వాహనదారులకు తప్పని తిప్పలు.**

**గుంతల రోడ్లతో నరకం చూస్తున్న వాహనదారులు.**

**ఎమ్మెల్యేసార్ స్పందించి రోడ్డు పనులు పూర్తిచేయగలరు వాహనదారులు,ప్రయాణికుల విన్నపాలు**

**రంగారెడ్డి,జూన్ 16(పీపుల్స్ డైరీ):** బీటి రోడ్డు పనుల కోసం అని రెండువైపులా రోడ్డు తవ్వి వదిలడంతో వర్షాలు రావడం వల్ల గతంలో ఉన్న గుంతల కంటే రోడ్డు పై ఎక్కువ కావడంతో ప్రయాణికులకు,వాహనదారులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. వివరాల్లోకి వెళితే,,,రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండల పరిధిలోని కమ్మదనం గ్రామం మీదుగా షాద్ నగర్ పట్టణ కేంద్రానికి వెళ్లే బీటీ రోడ్డును వెడల్పు చేసే క్రమంలో గత వేసవిలో పనులను ప్రారంభించారు.రోడ్డును పునర్నిర్మానం చేసే ప్రక్రియలో భాగంగా హెరిటేజ్ స్కూల్ నుండి కమ్మదనం గ్రామం వరకు మొత్తం తవ్వి మట్టిని తీసి రెండువైపులా పోయడంతో వర్షాలు కురిసిన నీటితో పూర్తిగా నిండి పాత గుంతలకు తోడుగా కొత్త గుంతలు కావడం జరిగింది.వర్షాకాలం రాకముందు పనులు చేసినట్లే చేశారు కానీ,ఏమైందో ఏమో మధ్యలోనే రోడ్డు పనులు ఆపేయడం తో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు పై మొత్తం గుంతలమయమై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.పట్టణానికి వెళ్ళడానికి ప్రధాన రహదారైనా ఈరోడ్డుపై నిత్యం వందలాది వాహనదారులు అష్టకష్టాలు పడుతూ ప్రయాణం సాగిస్తున్నారు.దీంతో గుంతల మయమైన బీటీ రోడ్లతో వాహనదారులు నరకాన్ని అనుభ విస్తున్నారు.రోడ్డు సక్రమంగా లేకపోవడం,సగం సగం పనులు చేయడంతో రాత్రి వేళ్లలో గుంతలు కనించక పోవడంతో ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురైన ఘటనలు ఉన్నాయి.బీటీ రోడ్డుపై గుంతలు పడి పెద్ద పెద కంకర రాళ్లు తేలడంతో ఆయా గ్రామాలకు వెళ్లే వాహనదారులు,ప్రయాణికులు,ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతూ చేసేదేమి లేక శాపనార్ధాలు పెడుతూ తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు.

ఎమ్మెల్యే సార్ బీటీ రోడ్డు పనులు పూర్తి చేసేలా చూడగలరు.!

కాగా,అసంపూర్తిగా వదిలేసిన బీటి రోడ్డు గుంతల మయమైన రోడ్లపై నూతన బీటీ రోడ్లను వేసి ప్రయాణీకుల కష్టాలను తీర్చాలని ఆయా గ్రామాల ప్రజలు, వాహన దారులు, ప్రయాణికులు నియోజకవర్గం ఎమ్మెల్యే శంకర్ ను 'పీపుల్స్‌డైరీ' మీడియా ద్వారా కోరుతున్నారు. ప్రయాణికుల, వాహనదారుల విన్నపాలు విని ఆగిన పనులను పూర్తి చేసేలా ఎమ్మెల్యే శంకర్ చొరవ తీసుకోవాలని కోరుకుందాం.

# అర్హులైన రైతులందరికి రైతు భరోసా వచ్చేలా అధికారులు చూడాలి.

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**





**రంగారెడ్డి, జూన్ 16(పీపుల్స్ డైరీ):** అర్హులైన రైతన్నలందరికి రైతు భరోసా వచ్చేలా ఆయా శాఖల అధికారులు,సంబంధిత నాయకులు చూడాలని ఆదేశించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..సోమవారం వానకాలానికి సంబంధించిన రైతు భరోసా నిధులు విడుదల ప్రారంభోత్సవంపై సంబంధిత అధికారులతో కార్యక్రమం నిర్వహించి, ప్రారంభించారు. ఇందులో భాగంగా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలోని కేశంపేట, కొత్తపేట, కాకానూర్,నిర్దవెల్లి,లేమామిడి రైతువేదికలద్వారా అధికారులు,రైతులు హాజర య్యారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్,మాజి జడ్పీటీసీ సభ్యురాలు తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి,జగదీశ్,శ్రీధరరెడ్డి,సురేషరెడ్డి, ఏఈవోలు, ప్రశాంత్, నిఖిల్ రెడ్డి,వ్యవసాయశాఖ అధికారిణి శిరీష,వినయ్,రాజేశ్వరి, అల్వాల్, సుధా, బాలకృష్ణ,ఆయా గ్రామాల రైతులు హాజరయ్యారు.

## కష్టానికి తగ్గ ఫలితం దక్కింది

**సదర్ శ్రీనివాస్ యాదవ్‌ను కలసిన జిల్లేడు చౌదరిగూడ మండల అధ్యక్షురాలు జయ శ్రీకాంత్.**

**రంగారెడ్డి, జూన్ 16(పీపుల్స్ డైరీ) :** జాతీయ బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నుకోబడిన సదర్‌శ్రీనివాస్ యాదవ్‌కు ప్రత్యేక అభినందనలు. ఇంతింతఐ వటుడింతయి అన్నట్టుగా ఒకకార్యకర్తగా బీసీసేనలోకి అడుగుడిన శ్రీనివాస్‌మీ కష్టానికి ఫలితంగా నేడు ఒకముఖ్యమైన స్థానంలో జిల్లాఅధ్యక్షులుగా మిమ్మల్నిచూస్తున్నందుకుమేము చాలా గర్వ పడుతున్నామన్నారు.మీ శ్రమ,కృషిని గుర్తించి మనజాతీయ అధ్యక్షులు కృష్ణ ఈ పదవి ఇచ్చినందుకు మాతరపున బర్కకృష్ణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రాయపర్తి ఎస్సై రాజేందర్‌ను సన్మానించిన సోడెపు శ్రీనివాస్



**రాయపర్తి జూన్ 16 (పీపుల్స్ డైరీ)** మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో ఇటీవల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ముత్యం రాజేందర్‌ను సోమవారం వారి కార్యాలయంలో రాయపర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సోడెపు శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు

# అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**ప్రజావాణికి (68) ఫిర్యాదులు..జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి వెల్లడి.!**





**రంగారెడ్డి, జూన్ 16(పీపుల్స్ డైరీ):** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (68) ఫిర్యాదులు అందాయని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మీడియా కు తెలిపారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,,,ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖలజిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ-30, ఇతర శాఖలకు - 38, మొత్తం 68 దరఖస్తులు అందాయన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ,,,వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తీరిన 25 ఏళ్ల కల..వారం రోజుల్లోనే సమస్య పరిష్కారం

**పాపిరెడ్డిగూడలో హై వోల్టేజ్ భయానికి ఫుల్ స్టాప్**
**11 కేవీ విద్యుత్ తీగల తొలగింపు, గ్రామస్థుల హర్షాతిరేకం**
**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపిన**
**గ్రామస్తులు,వివిధ పార్టీల నాయకులు**



**రంగారెడ్డి,జూన్16(పీపుల్స్‌డైరీ) :** రంగారెడ్డిజిల్లా కేశంపేట మండలంలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో ఓ కీలక సమస్యకు వారంరోజుల్లోనే పరిష్కారం దొరకడం ఆశ్చర్యకరం. ఇళ్ల పైనుండి నడుస్తున్న 11కిలో వోల్ట్ విద్యుత్ తీగలు గ్రామ ప్రజల జీవనాన్ని భయాందోళనకు గురిచేస్తున్న పరిస్థితిలో, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో ఈ సమస్యకు ముగింపు లభించింది. ప్రజల నిత్యజీవితాన్ని ప్రభావితం చేస్తున్న ఈసమస్య తక్షణమేపరిష్కరించ బడటంతో గ్రామస్థులు సంతోషంతో ఉబ్బితబ్బిబ్ అయ్యారు.

**విద్యుత్ తీగల ముప్పు-భయంతో నివాస జీవితం**

పాపిరెడ్డిగూడలో సుమారుగా 30 ఇళ్లపై నుంచి నడుస్తున్న 11 కేవీ



హైవోల్టేజ్ విద్యుత్‌తీగలు గతకొన్ని సంవత్సరాల కాలంగా గ్రామస్థుల ప్రశాంత జీవితం పై మబ్బులా మారాయి.విద్యుత్ తీగలు అతి సమీపంలో ఉండటంతో వర్షాకాలంలో మరింత ప్రమాదం ఏర్పడే పరిస్థితి తలెత్తింది. ఇంటి పైకప్పులపైకి ఎవరూ వెళ్లలేరు, పిల్లలు ఆడలేరు,ఇంట్లో ఉండే వారంతా గుండెల్లో భయం తో జీవించాల్సిన దుస్థితి ఏర్పడింది.

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతిపత్రం-**
**వేగంగా స్పందించిన ప్రజాప్రతినిధి**

ఈ సమస్యను పరిష్కరించాలనే సంకల్పంతో గ్రామస్తులు ఏకమై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు తమకు ఎదురవుతున్న సమస్యను వినిపిస్తూ, భవిష్యత్తులో తలెత్తే ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే ప్రజల భద్రతకు తనకె లాంటి లోటు లేదని, సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఆయన ఆదేశాలతో విద్యుత్ శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగారు.

**వేగవంతమైన కార్యాచరణువారం రోజుల్లో తీగల తొలగింపు**

వినతిపత్రం అందిన వారం రోజుల్లోనే, సంబంధిత అధికారులు 11 కేవీ విద్యుత్ తీగల మార్గాన్ని మార్చి,గ్రామస్థుల ఇళ్లపై నుంచి తొలగించారు. ఇది గ్రామంలో ఒక కీలకమైన మైలురాయిగా నిలిచింది. విద్యుత్ తీగలు తొలగించబడిన తర్వాత,ఊరంతా హర్షాతిరేకంతో నిండి పోయింది.ప్రజల సమస్యను అర్థం చేసుకుని వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు గ్రామస్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రజాప్రతినిధిగా ఆదర్శం**

**ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు స్పందిస్తూ**

ఎప్పుడైనా ఎన్నికల సమయంలోనే నాయకులు వస్తారని మేము అనుకున్నాం...కానీ ఇప్పుడు సమస్య చెప్పగానే వారం రోజుల్లోనే పరిష్కారంజరిగిందంటే...ఇదినిజమైన ప్రజాసేవ.ఇలాంటి నాయకుడు తమకు ఉన్నాడని గ్రామస్థులు గర్వంతో చెప్పారు. సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు,సహకరించిన మాజీజడ్పీటీసీ విశాలశ్రవణ్‌రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఐక్యతగా కలిసుంటేనే బీసీల అభివృద్ధి సాధ్యం

**బీసీల అభివృద్ధి కోసం మీతో వెన్నంటి ఉంటా.**
**రంగారెడ్డి జిల్లా బీసీ సేన అధ్యక్షులుగా సదర్ శ్రీనివాస్ యాదవ్ వెల్లడి.**
**హాజరైన బిసి సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ**



**రంగారెడ్డి,జూన్ 15(పీపుల్స్ డైరీ):** ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి బీసీలు ఎదగాలని,భారతదేశంలో బడుగు బలహీన వర్గాలైన బీసీలు సమాజంలో గణనీయమైన వాటా కలిగి ఉన్నారని సంఖ్యా పరంగా అత్యధికంగా ఉన్నప్పటికీ, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఇంకా ఆశించిన స్థాయిలో ఎదగలేకపోయామని బిసి సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక పై "ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి బీసీలు ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు రంగారెడ్డి జిల్లా బీసీ సేన అధ్యక్షులుగా



శ్రీను యాదవ్ ను ఎన్నుకున్నా సందర్భంగా ఆదివారం షాద్ నగర్ బైపాస్ లోని హొటల్ ఎన్ హెచ్ 44 లో నియోజకవర్గం అధ్యక్షులు కత్తి శేఖరప్ప ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ మాట్లాడుతూ..బీసీ సమాజాభివృద్ధి కోసమే బీసీ సేన పని చేస్తుందని,మనమంతా ఐక్యతగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమ వుతుందనిఆయన అన్నారు.మన హక్కులు,మన ఉద్యోగాలు మనం సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ సమాజ అభివృద్ధికోసం ఆర్.కృష్ణయ్య 45ఏళ్లుగా ఎన్నోపోరాటాలు చేస్తున్నారని, నేడు బీసీ లకు 44శాతం రిజర్వేషన్ వచ్చింది అంటే అది ఆయన వల్లే అని బర్కకృష్ణ కొనియాడారు.ఆర్.కృష్ణయ్య అడుగు జాడల్లో నడుస్తూ మనమందరం బీసీల అభివృద్ధికి కృషి చేద్దామన్నారు.గత 5 నెలల్లోనే షాద్‌నగర్ నియోజకవర్గంలో ప్రతి పల్లెకు బీసీ సేన చేరుకుందని, అందుకు కృషి చేసిన బీసీ సేన శ్రేణులకు పేరు పేరున ప్రత్యేక ధన్యవాదములు తెలియ జేస్తున్నామని ఆయనఅన్నారు.రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సదర్‌శ్రీను యాదవ్ బీసీ సేన అభివృద్ధికి నిరంతరంకృషి చేస్తున్నారని, ఇదే విధంగా కొనసాగుతూ బీసీ సేనను మరింత పటిష్టం చేయాలని ఆయన కోరారు.అనంతరం బీసీసేన జిల్లాఅధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ. బీసీ సేన అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తాను అని, అందరి సహకారంతో, జాతీయ అధ్యక్షులు బర్కకృష్ణ ఆధ్వర్యంలో ముందుకు సాగుతానని ఆయన అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులును బీసీసేన శ్రేణులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీసీ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్, నియోజకవర్గ యువజన అధ్యక్షులు పాలాది శ్రీనివాస్ నియోజక వర్గం ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్, షాద్‌నగర్ టౌన్ అధ్యక్షులు తంగేడి పల్లి శంకర్ ఫరూక్‌నగర్ మండలఅధ్యక్షులు మేకలవెంకటేష్ నందిగామఉపాధ్యక్షులు నరసింహులు నియోజక వర్గం మహిళా అధ్యక్షులు వరలక్ష్మి, కార్యదర్శి శారద, ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షులువెంకటేష్, కేశంపేట అధ్యక్షులు దేవేందర్, నియోజకవర్గం మహిళాప్రధానకార్యదర్శి సౌజన్య,ఫరూఖ్‌నగర్ మండలం మహిళా అధ్యక్షులు జలజక్క, ఉపాధ్యక్షులు స్రవంతి రాజ్‌బీసీసేన నేతలు భాగ్యలక్ష్మి, అనిత, శ్రీనివాస్, శివకుమార్, మహేష్,వరప్రసాద్, గణేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను పర్యవేక్షించిన ప్రణవ్

**- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రణవ్..**
**- ధర్మరాజ్ పల్లి గ్రామంలో లబ్ధిదారుల సంతోషం,భావోద్వేగం.**
**- ప్రతీ గడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు..**





**హుజురాబాద్ జూన్ 16(పీపుల్స్ డైరీ)** పదేళ్ల తర్వాత గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని,అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం నాడు హుజురాబాద్ మండల పరిధిలోని పెద్దపాపయ్యపల్లి గ్రామంలో 27 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా 20మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేశారు.తదుపరి పైలెట్ ప్రాజెక్టుగా ధర్మరాజ్ పల్లిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు.ఇళ్లను పరిశీలిస్తున్న క్రమంలో లబ్ధిదారులు ఒకింత భావోద్వే గానికి గురయ్యారు.పదేళ్లుగా గుడిసేలో నివసిస్తూ వర్షాకాలంలో అనేక ఇబ్బందులు పడ్డామని ఇప్పుడుప్రభుత్వం ఇళ్ళు ఇచ్చిఆదుకుందని అన్నారు. గతంలో పెద్దపాపయ్యపల్లి గ్రామంలో గుండేటి సరిత అనే మహిళ ఇళ్లు అకాల వర్షానికి కూలగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని మాటఇవ్వగా ఇచ్చిన మాట ప్రకారం పట్టాను అందజేశారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని గ్రామానికి 98 ఇళ్లు మంజూరు చేసి రెండవ విడత డబ్బులు కూడా లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామని ఇది కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారి పట్ల ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు. పదేళ్లుగా ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వని వారు ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు.భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ప్రవేశపెట్టే ఏ పథకం అయినా ప్రజలకు చేరువలో తీసుకొస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు -పేదల కలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ అడుగులు



**హసన్‌పర్తి,జూన్16(పీపుల్స్‌డైరీ) :** మండల పరిధిలోని మడిపల్లి, ఆనంతసాగర్, జయగిరి, సీతంపేట, సీతానగరం,నగారం, సుధనపల్లి, కొత్తపల్లి, మల్లారెడ్డి పల్లి,హరిచంద్ర నాయక్ తండా,భైరంపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజ కార్యక్రమాలు అట్టహాసంగా జరిగాయి. కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, లబ్ధిదారులకు బట్టలు అందజేసి ఆశీర్వదించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఇందిరమ్మ రాజ్యంలో పేదల స్వంత ఇంటి కల నెరవేరబోతోంది. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తాం. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా, అవినీతికి ఆస్కారం లేకుండా, నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నాలుగు విడతల్లో రూ.5 లక్షల చొప్పున జమ చేయబడు తుంది" అని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరిగిందని, గ్రామాల వారీగా అధికారుల పర్యవేక్షణ లో సర్వే చేసి ఎంపిక చేశారని వివరించారు. మొత్తం 18,000 దరఖాస్తుల నుంచి 12,000 మందికిపైగా అర్హులుగా గుర్తించ బడినట్టు వెల్లడించారు."ఇల్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరు దసరా నాటికి గృహప్రవేశం చేయాలి. ఎవరైనా ఒక పైసా లంచం ఇచ్చారని తెలిసిన వెంటనే వారి ఇల్లు రద్దు చేసి, డబ్బు తీసుకున్న వారిని జైలుకు పంపిస్తా. అవినీతికి స్థానం లేదు" అని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇండ్ల నిర్మాణం చేపట్టినట్టు ఆయన పేర్కొన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి రూ.175 కోట్లతో 3,500 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించిన ఆయన, గత ప్రభుత్వ డబుల్ బెడ్ రూమ్ పథకాన్ని విమర్శిస్తూ, కాంగ్రెస్ పాలనలో అవినీతి లేకుండా ప్రజలకు నేరుగా లబ్ధిచేకూరుస్తున్నామని చెప్పారు. 'తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం, రైతులకు రూ.500 బోనస్, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్" వంటి పథకాలను గుర్తు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతగా పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ కమిటీ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మాట్ల విష్ణు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల లక్ష్మరెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు జోరిక పూలక్క, బత్తుల స్వాతి, యూత్ కాంగ్రెస్ నాయకులు గొర్రె దేవేందర్, జట్టీ యుగేందర్, సౌరం చరణ్,నితిన్ రెడ్డి, పలు గ్రామాల గ్రామపార్టీ అధ్యక్షులు,సీనియర్‌నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 42%శాతం రిజర్వేషన్ కోసం మరొకసారి ఆమరణ నిరహార దీక్ష చేస్తా

**రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలు నిర్వహిస్తే బీసీలను వంచించినట్లే.**
**కాంగ్రెస్ పార్టీ బీసీ వ్యతిరేక వైఖరిని మార్చుకోవాలి.**
**ముఖ్యమంత్రికి బీసీలపై సవతి తల్లి ప్రేమ తగదు.**
**ప్రాణాలు అర్పించైన రిజర్వేషన్ సాధిస్తా.**
**బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్.**



**హుజురాబాద్ జూన్ 15 (పీపుల్స్ డైరీ)** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీల మేరకు 42%శాతం రిజర్వేషన్ లు కల్పించాలని రిజర్వేషన్లు పెంచిన పిదపనే ఎన్నికలు నిర్వహించాలని బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. బీసీ మేలు కొలుపు యాత్ర సందర్భంగా జక్కని సంజయ్ మాట్లాడుతూ, జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో మేమెంతో మాకు అంత వాటా సాధన కోసం పోరాటం చేస్తున్నామని, గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీలకు 42 %శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తీర్మానం చేసి ఎన్నికల మేనిఫెక్టోలో ప్రకటించారని అధికారంలోకి వచ్చాక ఆ ప్రక్రియ ప్రారంభించకపోతే మేము బీసీ ఉద్యమాలు చేసి ప్రభుత్వం మెడలు వంచి కుల గణన చేయించుకున్నామని, అంతేగాక 42%శాతం రిజర్వేషన్ కోసం విద్యా ఉద్యోగ రంగాల్లో స్థానిక సంస్థల్లో పెంపు కోసం చట్టసభల్లో తీర్మానానికి పోరాడేమని అసెంబ్లీ తీర్మానం అయి ఉన్న బిల్లులను అమలు చేయాల్సిన ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. బీసీల రిజర్వేషన్ల పెంపు అమలు కోసం కాలయాపన చేస్తున్న ప్రభుత్వం సుప్రీంకోర్టు కేసును సీలింగును సాకుగా చూపెడుతుందని వాస్తవానికి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచడానికి తగ్గించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వాలకి స్వేచ్ఛ ఉన్నప్పటికీ బీసీలపై కాంగ్రెస్ పార్టీ సవితి తల్లి ప్రేమ చూపెడుతుందని అన్నారు. వెంటనే స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు 42%శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వంతో పోరాడి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడానికి పోరాటం చేయాలని జూలై చివరి మాసంలో పార్లమెంట్ ప్రారంభమవుతుందని ఆ సందర్భంలో తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడానికి పోరాటానికి కాంగ్రెస్ పార్టీ ముందుండి తొమ్మిదొ షెడ్యూల్ లో చేర్చిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. రాష్ట్రంలోని బీసీ బిల్లులను తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడానికి తాము గత రెండు నెలల కింద మూడు మాసాలు ఢిల్లీలో ఉండి 22 రోజుల దీక్ష చేసి 12 జాతీయ పార్టీలను ఒప్పించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చామని దానికి కొనసాగింపుగా మళ్లీ పోరాటానికి సిద్ధంగా ఉండి పోరాటం చేద్దామని కాంగ్రెస్ పార్టీ దానికి సహకరించాలని రేవంత్ రెడ్డి నాయకత్వం వహించాలని తద్వారా బీసీలకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలోప్రాణాలకు తెగించి పోరాటం చేసి అయిన రిజర్వేషన్లు అమలు చేయిస్తా మని గతంలో కాంగ్రెస్ పార్టీ నాన్చుడువేత ధోరణిలో ఉన్నప్పుడు తాము 10 రోజుల ఆమరణ నిరాహారదీక్ష చేసి కుల గణన చేయించామని అదే రకంగా మరొకసారి ఆమరణ నిరహార దీక్ష చేయడానికి వెనుకకు వెనకాడమని, ప్రాణాలకు తెగించైనా ఇర్వేషన్ పెంపు సాధిస్తామని జక్కని సంజయ్ తెలిపారు.

# ఐఐటి, నీట్ ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన స్ఫూర్తి కళాశాల విద్యార్థులు

**ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం**



**మేడ్చల్‌జూన్ 16 (పీపుల్స్‌డైరీ):-** జాతీయ స్థాయిలో నిర్వహించే ఐఐటి, నీట్ ప్రవేశ పరీక్షల్లో మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి సత్తా చాటారు. 2024 – 25 విద్యా సంవత్సరంలో స్ఫూర్తి జూనియర్ కళాశాల నుండి ఇంటర్మీడియట్ ఎంపీసీ పూర్తి చేసి ఐఐటి జేఈఈ మెయిన్స్ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 826 ర్యాంకుతో మేడ్చల్ మండలం రాజ బొల్లారం తండా గ్రామానికి చెందిన కరంతోడ్ బబ్లు నాయక్ ఐఐటి ఖరగ్ పూర్ లో మొదటి ప్రయత్నంలోనే సీటు సాధించారు. స్ఫూర్తి జూనియర్ కళాశాలలో బైపిసి గ్రూప్ పూర్తిచేసుకుని నీట్ ప్రవేశ పరీక్షల్లో శ్రీ వైష్ణవి, ఎస్. వైష్ణవి, శ్రీనిధి, విష్ణువర్ధన్ రెడ్డి లు ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచిర్యాంకులను సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి ర్యాంకులను సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం సోమవారం ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కమలాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ దేవరాజ్ లు మాట్లాడుతూ మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్షల్లో ఐఐటి తో పాటు నీట్ ప్రవేశ పరీక్షల్లో మంచి ర్యాంకులను సాధించడం అభినందనీయమని అన్నారు. కళాశాల యాజమాన్య సభ్యుల కృషితో అధ్యాపకుల ఉత్తమ బోధనతో విద్యార్థుల పట్టుదలతో ఇలాంటి గొప్ప ర్యాంకులను సాధించినట్లు తెలిపారు. మేడ్చల్ పట్టణంలో ఇలాంటి ర్యాంకులు సాధించడం స్ఫూర్తి కళాశాలకే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు మంజుల ప్రకాష్, గణేష్, రామ్ శంకర్, సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిఈఐఆర్ ద్వారా సెల్ఫోన్ అందజేసిన ఎస్సై ఆవుల తిరుపతి



**వీణవంక,జూన్16(పీపుల్స్‌డైరీ)** మండలంలోనిఎలుబాక గ్రామానికి చెందిన ఉట్ల సహన మే నెలలో సెల్ ఫోన్ పోగొట్టుకోగా సెల్ ఫోన్ విషయం వీణవంక పోలీసులకు పిర్యాదు చేయగా వారు సీఈ ఐఆర్ టెక్నాలజీ సహాయంతో కానిస్టేబుల్ రఘుపతి కనుగొని సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.అ విషయం బాధితురాలికి తెలియచేసి స్టేషనుకు రమ్మని బాధితురాలికి ఏస్ఐఆవుల తిరుపతి చేతుల మీదుగా అందించారు.

# బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ బ్యాగ్ పంపిణీ

హసన్ పర్తి, జూన్ 16 (పీపుల్స్ డైరీ) : హసన్ పర్తి మండలంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ బ్యాగ్ పంపిణీ కార్యక్రమం సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తిశివకుమార్ హాజరై విద్యార్థులకు బ్యాగ్‌లు అందజేశారు.విద్యను ప్రోత్సహించే దిశగాచేస్తున్న ఈసేవాకార్యక్రమానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అనంతరం హసన్ పర్తి వాస్తవ్యులు పార్థ సారథి కుమార్తె 6వజూనియర్17 బాయ్స్ గర్ల్స్‌స్టేట్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ – 2025 organised by Nizamabad Amateure boxing association మెరిట్ సర్టిఫికెట్ అందుకున్న ఎస్. తనుశ్రీ, హన్మకొండ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తూ తన ప్రతిభను చాటుకుంది.ఈ గౌరవానికి తనకు అభినందనలు తెలియజేస్తూ, ఆమె భవిష్యత్తు మరింత విజయవంతంగా ఉండాలని అభినందనలు తెలియజేశారు.

పీపుల్స్‌డైరీ
కరీంనగర్
మంగళవారం, 17 జూన్ 2025
సంపుటి : 15, సంచిక : 45


## ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఐలయ్య



**భీమదేవరపల్లి జూన్ 16(పీపుల్స్ డైరీ) :** ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సభ్యునిగా భీమదేవర మండలం నవతెలంగాణ విలేకరి చుంచు ఐలయ్య నియామకం అయ్యారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( ఐఎఫ్ డబ్ల్యూజె ) అనుబంధ సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్( టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్రస్థాయి సమావేశం ఇటీవల హనుమకొండ లో జరిగింది. ఈ సమావేశంలో ఐలయ్యను ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ కౌన్సిల్ సభ్యునిగా నియమించారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ ఏర్పడిన నాటి నుండి వ్యవస్థాపక సభ్యునిగా కొనసాగుతూ జర్నలిస్టులసమస్యలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయడానికి తన వంతుబాధ్యతగా పనిచేస్తున్నానన్నారు. గతంలో ఏపిడబ్ల్యూజేఎఫ్ కరీంనగర్ ఉమ్మడిజిల్లాఅధ్యక్షునిగా 8సంవత్సరాలు పనిచేశానన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా పనిచేస్తు న్నానని తెలిపారు. నాపై నమ్మకంతో ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సభ్యునిగా నియమిం చిన టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య,బసవ పున్నయ్య లకు రాష్ట్ర నాయకత్వానికి వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కోడలుపై అత్త,మామదాడి




**జమ్మికుంట జూన్ 16, పీపుల్స్ డైరీ)..** కోడలుపై దాడి చేసిన అత్తమామలపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామానికి చెందిన బిజిగిరిలక్ష్మీ భర్త తిరుపతి అత్తమామలు అయిన బిజిగిరి లక్ష్మీ మామ బిజిగిరి బాలయ్య అనువారు భూమి విషయంలో గొడవపడి ఇంటి మీదకి వచ్చి కర్రతో తన తలపై బలంగా కొట్టగా తనకి తీవ్ర గాయం అవ్వడం జరిగింది. తీవ్ర గాయాలు అయినా కోడలు లక్ష్మి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు

## మృతురాలి కుటుంబానికి 2 వేలు ఆర్థిక సాయం

**వీణవంక జూన్ 16( పీపుల్స్ డైరీ)** మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉయ్యాల రాజవ్వ అనారోగ్యంతో మరణించగా విషయం తెలిసి మాజీ సర్పంచ్ పోతులనర్సయ్య వెళ్లి మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయం నిమిత్తం మృతురాలి కుమారుడు సమ్మయ్యకు 2000 రూపాయలను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారి వెంటమాజీ వార్డ్ మెంబర్ చింతల రాజయ్య, ఉయ్యాలరాజు,అడిగొప్పుల వెంకయ్య,సమ్మయ్య,తిరుపతి,కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కానిపర్తి గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించిన తహసిల్దార్

**కమలాపూర్ జూన్ 16( పీపుల్స్ డైరీ)** కమలాపూర్ మండల కేంద్రంలోని కానిపర్తి గ్రామంలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సు జరుగుతుండగా ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ డైరెక్టర్ జనగాని శివకృష్ణ గౌడ్ మాజీ సర్పంచ్ మాట్ల రవీందర్ ఈ సందర్భంగా గతంలో రైతులకు ధరణితో జరిగిన నష్టాలను భూభారతితో రైతులకు జరగబోవు లబ్ధిని సవివరంగా వివరించి అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి ప్రారంభించడమైనది .ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచులు దర్మల సదానందం, బొల్లం రాజిరెడ్డి, ధర్మల రమేష్, ధర్మల శ్రీకాంత్, గూడెపు మొగిలయ్య ,వల్లాల శ్రీనివాస్, జనగాని కుమారస్వామి, తొగరి అజయ్ ,కన్నెబోయిన కుమారస్వామి, వడ్లకొండ సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి వివేక్ వెంకట్ స్వామిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**హుజురాబాద్ జూన్ 16(పీపుల్స్ డైరీ)** సోమవారంహైదరాబాదులోని సోమాజి గూడలో కార్మిక మరియు గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామిని హుజురాబాద్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రజల మనుగడని, అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ అని వారు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ సొల్లు సారయ్య, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి సొల్లు బాబు, మాల మహానాడు నాయకుడు పాక సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండెపు సారంగపాణి, కరీంనగర్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ బండి మల్లేశం, కత్తెర మల్ల సదానందం తదితరులు పాల్గొన్నారు. తనకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ



**జమ్మికుంట, జూన్ 16(పీపుల్స్ డైరీ)** సోమ వారం జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చందు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి తనిఖీ లో భాగంగా ఫార్మసీ రూమ్,ల్యాబ్ రికార్డులను పరిశీలిం చడం జరిగింది. ఆరోగ్యశాఖ సిబ్బందికి క్రింది విషయాలపై దిశా నిర్దేశం చేశారుఎన్సిడి క్లినిక్స్ ను పగడ్బందీగా నిర్వహించాలన్నారు. అందులో ఎన్సిడి పరీక్షలు హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్ ,ఓరల్ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించలన్నారు. లెప్రసి సర్వేను ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో గుర్తించాలిఏసీఫ్ క్యాంపు పెట్టి,స్పుతుం సాంపిల్స్ సేకరించాలన్నారు. అవసరం అనుకున్న వారికి క్సరే తీయించాలన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం శుక్ర వారం తప్పనిసరిగా నిర్వహించాలని అందులో మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శుక్రవారం సభను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని మాట్లాడారు. సిబ్బంది సమయపాలన పాటించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అభయ కార్డ్స్ ను ఇంప్రూవ్ చేయాలని ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకోవాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ , హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ సదానందం,ఫార్మసిస్ట్ శ్రీధర్,ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో 18న క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు

**హుజురాబాద్ జూన్ 16 (పీపుల్స్ డైరీ)** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఈనెల 18న క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ భూపతి శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో మండలంలోని పీడీ, పీఈటీలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. హుజురాబాద్ మండల స్థాయి క్రీడా పాఠశాల ప్రవేశ ఎంపిక పోటీలకు నాలుగవ తరగతి చదువుతూ 01 సెప్టెంబర్ 2016 నుండి 31 ఆగస్టు 2017 మధ్య జన్మించిన విద్యార్థులు పాల్గొనవచ్చని అన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టే కేసులకు

## బిఆర్‌యస్ పార్టీ భయపడదు



**హుస్నాబాద్,జూన్16,(పీపుల్స్‌డైరీ)** హుస్నాబాద్ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడు తున్న బిఆర్‌యస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పై అక్రమంగా కేసులు పెడుతున్నారు. అని బిఆర్‌యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య అయిలేని మల్లికార్జున రెడ్డి ఆరోపించారు. ఆదివారం రోజున హుస్నాబాద్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి ప్రజలకు అనేక హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చలేక తప్పించు కాలయాపన చేస్తూ తప్ప ప్రజలకు 17నెలలో ఓరుగపెట్టింది ఏమి లేదు పేర్కొన్నారు ప్రజల దృష్టి మళ్ళించేందుకు కేసిఆర్ కుటుంబం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు అనేక విమర్శలు చేస్తున్నారు కాంగ్రెస్ నాయకులు అధికారాన్ని అడ్డు పెట్టుకొని ధన సంపాదన కోసం పాకులాడుతున్నరు తప్ప ప్రజలకు సేవ చేయాలానే ఆలోచన లేదు కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఇప్పటికైన ప్రజావ్యతిరేక విధానాలుమానుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. విలేకరుల సమావేశంలో బిఆర్‌యస్వి రాష్ట్రకార్యదర్శి సూరంపల్లి పర్శరాములు పట్టణ మాజీ అధ్యక్షులు కన్నోజు రామకృష్ణ నాయకులు డికొండ ప్రవీణ్ మేకల వికాస్ యాదవ్ భూక్యా రాజు నాయక్‌పాకాలశ్యామ్‌అరవింద్ గౌడ్ వెర్మి నాయక్ తిరుపతి నాయక్ విజయ్ పాలుగోన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం



**కమలాపూర్,,జూన్16,(పీపుల్స్‌డైరీ)** కమలాపూర్ మండల కేంద్రంలోని వీడియో కాన్ఫరెన్స్ ను ఉద్దేశించి దేశంలో రైతుల కోసం ఏ ప్రభుత్వం చేయనటువంటి సంక్షేమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం కమలాపూర్ మండల పరిధిలోని వంగపల్లి,గూడూరు గ్రామాల్లోనీ రైతు వేదికలో ముఖ్యమంత్రి,మంత్రుల వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న తొమ్మిది రోజుల్లో రైతుభరోసా నిధులను పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేపడుతుందని ఇవిరైతులపెట్టుబడి సహాయానికిఎంతగానో ఉపయోగ^పడతాయని అన్నారు. వ్యవసాయ రంగంలో దేశంలోనే తెలంగాణ ఆదర్శవంతంగా తయా రైందని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతు ప్రభుత్వమని అన్నారు. రైతు భరోసా,సన్న వడ్లకు బోనస్ ఇస్తూ రైతులకు అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ తౌటం ఝాన్సీ,డైరెక్టర్లు,మండల నాయకులు, నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## భూ భారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం





**భీమదేవరపల్లి జూన్16( పీపుల్స్ డైరీ):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుం దని మండల తహసిల్దార్ రాజేష్ అన్నారు. మండలంలోని వంగర గ్రామంలో సోమవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో అయన పాల్గొ న్నారు. సదస్సులో రైతుల నుండిపాస్ బుక్ సమస్యలు, మ్యుటేషన్, కొత్త బస్‌పాస్‌బుక్‌లు, రీసర్వే,సాధా బైనామా లు, తదితర భూ సమస్యలకు సంబంధించి291దరఖాస్తులు స్వీకరిం చారు. ఈసందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుం దన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి భూసమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజేష్, ఉప తాసిల్దార్ సూర్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బిశ్రీధర్, ఎన్‌రాజు, భూభారతి ఆపరేటర్ సాయిరాం,సీమన్ నాయక్,అనిల్,వేముల సతీష్, రెవెన్యూ సిబ్బంది,గ్రామపంచాయతీ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కాలువ పూడ్చివేతపై డీఈ కవిత విచారణ



**పీపుల్స్ డైరీ : శంకరపట్నం:16** శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో ఎస్సారెస్పీ ఉప కాలువ పూడ్చివేతపై సోమవారం డీఈ కవిత విచారణ చేపట్టారు. చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదని తాడికల్ గ్రామానికి చెందిన ఆడెపు నర్సయ్య, అనే రైతు ఇటీవల ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, డీఈ కవిత క్షేత్రస్థాయిలో పూడ్చివేసిన కాలువను పరిశీలించారు. ఉప కాలువ మధ్యలో కొంతమంది రైతులు మట్టిని పూడ్చివేయడం వల్ల చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదని ఆమె గుర్తించారు. ఈసమస్యను పరిష్కరించేందుకు,కాలువలో పూడ్చిన మట్టినివెంటనే తొలగించా లని డీఈ కవిత రైతులకు సూచించారు.

## ఇసుక అక్రమ దారులపై మేజిస్ట్రేట్ పనిష్మెంట్

**ఎనిమిది వేల రూపాయలతో పాటు స్వచ్ఛభారత్ పనులు**



**చిగురుమామిడి: జూన్ 16(పీపుల్స్ డైరీ)** మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ఇసుక అక్రమ రవాణా చేసిన ఐదుగురు వ్యక్తులపై కరీంనగర్ ఎక్సైజ్ మేజిస్ట్రేట్ ఒక్కొక్కరికి 8 వేల రూపాయలతో పాటు స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద సోమవారం చిగురుమామిడి మండలంలోని ప్రభుత్వ హైస్కూల్లో బల్ల మధు, బురికి ప్రభాకర్, పల్లం నరసయ్య, పైసా అజయ్, అంబిగల్ల వీరమ్మ లకు పనిష్మెంట్ కింద ఒక్కొక్కరు రెండు మొక్కలు చొప్పున చిగురు మామిడి ప్రభుత్వ హైస్కూల్లో మొక్కలు నాటారు ఈ కార్యక్రమం స్థానిక ఎస్సై సందబోయిన శ్రీనివాస్,ఆధ్వర్యంలో జరిగింది ఇసుక అక్రమ రవాణా చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌ని శుభ్రపరిచిన పురపాలక సంఘం

**పురపాలక సంఘం కమిషనర్ టీ మల్లికార్జున్**



**హుస్నాబాద్,జూన్ 16,( పీపుల్స్ డైరీ) :** హుస్నాబాద్ పట్టణంలో 100 రోజుల కార్యక్రమ కార్యచరణలో భాగంగా పురపాలక సంఘ కమిషనర్ టీ మల్లికార్జున్ ఆధ్వర్యంలో బాయ్స్ హై స్కూల్ పక్కన ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ని శుభ్రపరచడం జరిగింది. అనంతరం నీటిని నింపి క్లోరినేషన్ టెస్ట్ చేయడం జరిగింది. డిపో రోడ్ లో రోడ్డుపై ఉన్న గుంతలను మట్టి పోసి పూడ్చడం జరిగింది. పట్టణ ప్రజలకు అవగాహన కోసం పట్టణంలో వివిధ చోట్ల స్వచ్ఛతపై వాల్ పెయింటింగ్స్ వేయించడం జరిగింది. పురపాలక సంఘ కార్యాలయంలో చెత్త విభజన కి సంబంధించిన వాల్ పెయింటింగ్ పై కమిషనర్ గారు మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ 3 రకాలుగా అనగా తడి, పొడి మరియు హానికరమైన చెత్త గా వేరు చేసి పురపాలక సంఘ వాహనానికి ఇవ్వాలని, తడి చెత్తతో ఇంటి వద్దనే ఎరువు తయారు చేసుకోవాలని, పొడి చెత్తను %ణ=జజ% కి, తడి చెత్తను కంపోస్ట్ కి తరలించి ఎరువు తయారు చేస్తామని, హానికరమైన చెత్తను ఇన్సినేటర్స్ ద్వారా ప్రాసెసింగ్ చేసి చెత్త రహిత పట్టణంగా తయారు చేసుకోవడంలో తమ వంతు బాధ్యత గా భాగస్వాములు కావాలని, టీతాగేటప్పుడు పేపర్ కప్పులకు బదులు స్టీల్ గ్లాసులను వాడాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మేనేజర్ సంపత్ రావు , రోహిత్ సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం గారు, పర్యావరణ అధికారి రవికుమార్ ఇంజనీరింగ్ సెక్షన్ వార్డ్ ఆఫీసర్ వెంకటేష్, వార్డ్ ఆఫీసర్లు, ఆఫీస్ సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హైవే రోడ్డుకు ఇరువైపులా రేలింగ్ ఏర్పాటు చేయాలి

**ప్రమాదాలను అరికడదాం**



**హుస్నాబాద్,జూన్ 16,( పీపుల్స్ డైరీ) :** నేషనల్ హైవే పనులలో భాగంగా సిద్దిపేట రోడ్డు వైపు కొచ్చేరువు వద్ద ఉన్న కల్వర్టు వద్ద నిబంధనల ప్రకారం ప్రమాదాలు జరగకుండా దృఢమైన రేలింగు నిర్మించవలసి ఉన్న కొంతమంది రాజకీయ నాయకుల వల్ల అక్కడ పనులు చేయకుండా ఒత్తిడి తెస్తున్నారని తెలుస్తుంది. నేషనల్ హైవే అధికారులు బ్రిడ్జికి ఇరువైపులా నిబంధన ప్రకారం నిర్మించాలని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది కాబట్టి భారీ వాహనాలు హైదరాబాద్ నిజాంబాద్ వరంగల్ తదితర జిల్లాలకు పెద్ద ఎత్తున ఇక్కడి నుంచి వెళ్లడం జరుగుతుంది. కావున నేషనల్ హైవే అధికారులు వెంటనే రే లింగ్ ఏర్పాటు చేయాలని బిఎస్పి పార్టీ పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుంది.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు నేస్తం కార్యక్రమం.



**సైదాపూర్ జూన్ 16 (పీపుల్స్ డైరీ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సైదాపూర్ రైతు వేదికలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ తహసిల్దార్ శ్రీనివాస్ గౌడ్ సింగిల్విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ రాజు కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొనగా జరిగిన వీడియో కాన్ఫరెన్స్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని వీక్షిస్తున్న అధికారులు ఏఈఓ, వ్యవసాయ శాఖ అధికారులు ఏయంసి వైస్ చైర్మన్, డైరెక్టర్లు, సైదాపూర్ రాయికల దుద్దునపల్లి గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికల్లో 'రైతు నేస్తం' కార్యక్రమం ప్రారంభం



**హనుమకొండజిల్లా,జూన్ 16 (పీపుల్స్ డైరీ)** హనుమకొండజిల్లా భీమదేవరపల్లి మండలం రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ ను అనుసంధానం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన "రైతు నేస్తం"కార్యక్రమం భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్,కొత్తపల్లి గ్రామాల రైతు వేదికల్లో సోమవారం ప్రారంభించామని మండల వ్యవసాయ అధికారి పద్మ తెలిపారు. రైతు నేస్తం అనేది రైతులకు డిజిటల్ సేవలు అందించడానికి ప్రారంభించిన కార్యక్రమం అన్నారు. ఇది రైతులకు వ్యవసాయానికి సంబంధించి సలహాలు,సూచనలు, ఎరువులు, వ్యవసాయ సంబంధిత సమాచారాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలుసుకోవచ్చున్నారు. ఈ సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవచ్చున్నారు. దీని ద్వారా వ్యవసాయానికి సంబంధించి అన్ని రకాల సేవలను పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పద్మ, ఏ ఈ ఓ లు, రైతులు పాల్గొన్నారు.

పీపుల్స్‌డైరీ
కరీంనగర్
మంగళవారం, 17 జూన్ 2025
సంపుటి : 15, సంచిక : 45


# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం, జూన్ 16 (పీపుల్స్ డైరీ) :** పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబం ధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి నేలకొండపల్లి మండ లంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గువ్వలగూడెం గ్రామం ఎస్సీ ప్రాంతంలో 30 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, గ్రామంలోని రావెళ్ల భూలక్ష్మి నరేష్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మంత్రి జిల్లా కలెక్టర్ తో కలిసి భూమి పూజ నిర్వహించి దంపతులకు కొత్తబట్టలు అందించారు. గ్రామంలో ఇంటి ముందు అడ్డంగా ఉన్న విద్యుత్ పోల్ తరలించాలని మంత్రి విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అనంతరం కోరట్లగూడెం గ్రామంలో షుగర్ ఫ్యాక్టరీ రోడ్ నుండి పాత కోరట్లగూడెం వరకు 2 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి, మోటాపు రం గ్రామంలో మోటాపురం నుండి జీళ్లచెరువు ఆర్ అండ్ బి రోడ్డు



వరకు 4 కోట్ల 40 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. కోరట్లగూడెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమం లో అశ్వరావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... గువ్వలగూడెం గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు 75 లక్షల రూపాయలు, లింక్ రోడ్డు నిర్మాణ పనులకు 13.5 కోట్ల రూపాయ లు, మొత్తం దాదాపు 14 కోట్ల 25 లక్షలు రూపాయలను వివిధ రూపాల్లో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన ప్రభుత్వం పేదవాడి కన్నీరు తుడిచే విధంగా, పేదవాడికి అండగా, పేదవాడికి సహాయం చేసే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం తీసుకొని రావడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... ఖమ్మం కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటి కార్యక్రమానికి హాజరు కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాను అభివృద్ధి లో మరింత ముందుకు తీసుకుని వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి., విద్యుత్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మున్సిపల్ బీజేపీ నూతన కార్యవర్గం ఎంపిక



ముున్సిపల్ నూతన కార్యవర్గం

**మేడ్చల్, జూన్ 16(పీపుల్స్ డైరీ) :** మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శిలు గా కానుకంటి వంశీ విజయ్ వంజరి, జకట ప్రేమ్ దాస్, ఉపాధ్యక్షులుగా సర్వేశ్వర రెడ్డి,మైసరి రాజు,పెంజర్ల మల్లేష్ యాదవ్,కోశాధికారిగా తాళ్ళపల్లి ఉపేందర్ గుప్త,కార్యదర్శులుగా బండి విష్ణు గౌడ్,బొక్క సురేందర్ రెడ్డి,హనుమంత్ రెడ్డి,సత్యనారా యణ రెడ్డి,కార్యవర్గ సభ్యులుగా దోసడీ రామచంద్ర రెడ్డి,దగ్గు రాజు,డీ.సాయి,వెంకటేష్ ముదిరాజ్,నవీన్,సాటి వేంకట శ్రీనివాస్ వంజరి,జకట బాలకృష్ణ ,శ్రీపాల్ రెడ్డి, నర్సింగ్, దశరథ, శోభా రెడ్డి ,పద్మాక్షి ,శ్రీమాన్, గౌతమ్‌ను ఎన్నుకున్నారు.

# వెన్నుపోటు రాజకీయాలు మాకు చేతకాదు

## అభివృద్ధిపై సవాల్‌కు సిద్ధం....!

**మీ ఇంటికి జిల్లాస్థాయి గుర్తింపు తెచ్చిందే మేమే...**

**మూడుసార్లు పార్టీలు మారిన మీరు వెన్నుపోటుదారులు...**

**పదిసార్లు అయినా మేమే ఎమ్మెల్యేగా గెలుస్తాం...**

**ఎక్కడికి రమ్మంటే అక్కడికి అభివృద్ధిపై చర్చకు సిద్ధం...**

**వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వై ప్రదీప్ రెడ్డి**

**మంత్రాలయం, జూన్ 16 (పీపుల్స్ డైరీ) :** మా కుటుంబ సభ్యులు వెన్నుపోటు రాజకీయాలు చేశారని మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు యన్ రాఘవేంద్రరెడ్డి పేర్కొనడం హాస్యాస్పదమని వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వై ప్రదీప్ రెడ్డి అన్నారు. సోమవారం మంత్రాలయం మండలం రాంపురంలోని భీమా నిలయం నందు నియోజకవర్గ నాయకులతో కలిసి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు రాఘవేంద్ర రెడ్డి వెన్నుపోటు రాజకీయాలు,



అభివృద్ధి పనులపై చేసిన సవాలును స్వీకరిస్తామని,మీరు ఎక్కడ కావాలంటే అక్కడ చర్చలకు సిద్ధమని ప్రతి సవాలు విసిరారు. నియోజకవర్గ అభివృద్ధికి సాదారణ నిధులే తప్ప తమ కూటమి ప్రభుత్వంను ఒప్పించి, ప్రత్యేక నిధులు తెచ్చింది ఏమి లేదని బడాయి మాటలు అపి, అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఇక వెన్నుపోటు రాజకీయాలకు పెట్టింది పేరు మీ కుటుంబానికే చెందిందని, 2009లో తేదేపా నుండి ప్రజారాజ్యం వెంటనే ప్రజారా జ్యంను వీడి వైఎస్సార్ సమక్షంలో కాంగ్రెస్ లోకి,మళ్లీ కాంగ్రెస్ నుంచి తెదేపా,2014 ఎన్నికల సమయంలో వైఎస్సార్సీపీ చేరి అధికారం అనుభవించి,తీరా 2024లో శ్రీరంగ నీతులు చెప్పే రాఘవేంద్ర రెడ్డి వైకాపాను వీడి తెదేపాలో చేరడంతో వెన్నుపోటు రాజకీయాలు చేసింది ఎవరో ప్రజలకు తెలుసని,అందుకే కూటమి ప్రభుత్వం సునామీలో ప్రజలు నిన్ను తిరస్కరించారని ఆయన ఎద్దేవా చేశారు.మీ ఇంటికి గ్రామ స్థాయి నుంచి జిల్లాస్థాయిలో గుర్తింపు తెచ్చింది ఒక్క రాంపురం రెడ్డి సోదరులే అని,నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు,దేవుని ఆశీస్సు లతో పదిసార్లు ఎమ్మెల్యేగా రాంపురం రెడ్డి సోదరులే గెలుస్తారని అయన ధీమా వ్యక్తం చేశారు. వంద ఎకరాల భూములను మురళీ మోహన్ రెడ్డి కబ్జా చేశారన్న వ్యవహారంపై న్యాయ, రెవెన్యూ విచారణలో మాది తప్పిదం అని తేలితే మురళీ రెడ్డి పేరు మీద ఉన్న ఎకరం భూమి తిరిగి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి,బీమా రెడ్డి,రాజశేఖర రెడ్డి, రాంమోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రఘురాం,గజేంద్ర రెడ్డి,శివరాం రెడ్డి,బెట్టనగౌడ్, నాగరాజు, మహంతేష్ స్వామి,దొడ్డి నర్సన్న, నరసింహులు గౌడ్, ప్రహ్లాద చార్,అమరేష్,బుజ్జి స్వామి,ఏకాంబ రెడ్డి,మాబుసాబ్ తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ డైరెక్టర్ భూపాల్‌ను పరామర్శించిన ఎంపీ ఈటల



భూపాల్‌తో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

**మేడ్చల్, జూన్ 16 (పీపుల్ డైరీ) :** డబిల్ పూర్ పీఏసీఎస్ డైరెక్టర్ భూపాల్‌ను ఎంపీ ఈటెల రాజేందర్ శ్రీరంగవరంలోని ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. శ్రీరంగవరం బిజెపి నాయకులు జీడిపల్లి భూపాల్ తండ్రి జీడిపల్లి బిక్షపతి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ఈటల రాజేందర్ భూపాల్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చారు.

## సాయి గీతా ఆశ్రమంలో నేడు విశిష్ట యోగ

**మేడ్చల్, జూన్ 16(పీపుల్స్ డైరీ) :** మేడ్చల్ జిల్లా కండ్లకోయలోని సాయి గీత ఆశ్రమంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్క రించుకొని విశిష్ట యోగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆశ్ర మ ప్రతినిధులు తెలిపారు. శ్రీ శ్రీ సద్గురు సాయికుమార్ బాబా ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. శరీర ఆరోగ్యం, మానసిక సమత, ఆధ్యాత్మిక శాంతిని అందించే యోగ విజ్ఞానాన్ని ప్రోత్సహించేలా ఈ కార్యక్రమం ఉంటుందన్నా రు. ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు విశిష్ట యోగా కార్యక్రమం ఉంటుందని ఆశ్రమ ప్రతినిధులు పేర్కొన్నారు.

## ఉద్యమకారులకిచ్చిన హామీలు అమలుచేయాలి



**ఖమ్మం, జూన్ 16 (పీపుల్స్ డైరీ) :** ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ అనుదీప్ దరిశెట్టికు తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారుల వేదిక ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు. గత ఎన్నికల సమయములో తెలంగాణ ఉద్యమకారుల గౌరవాన్ని ఇనుమడింపజేస్తామని, ఉద్యమ కారుల సంక్షేమానికి తోడ్పడతామని ఇచ్చిన వాగ్దానం, హామి, తెలంగాణ ఉద్యమకారులకు ఎంతో మానసిక స్థైర్యాన్ని, ఆనందాన్ని ఇచ్చింది. తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామిని నెరవేర్చి ఉద్యమ కారులు ఆత్మగౌరవంతో బతకడానికి తోడ్పడాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలి, సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు వాటా కల్పించాలని విన్నవించుకున్నా రు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు గోపగాని శంకర్ రావు, కె.వి కృష్ణారావు, పసుపులేటి నాసరయ్య, అర్వపల్లి విద్యాసాగర్, సర్దార్ హుస్సేన్, గుంటేటి వీరభద్రం, పగడాల నరేందర్, రాచమళ్ళ ఉమా యాదవ్, రెడ్డి బోయిన వరలక్ష్మి, సయ్యద్ అజీమ్, అర్వపల్లి సుధాకర్, జడల వెంకటేశ్వరరావు, ఫక్రుద్దీన్, బట్టు రాజేంద్ర నాయక్, షేక్ నాగుల్ మీరా, సయ్యద్ బురన్, ఆసిఫ్, దరిపల్లి వీరబాబు, పెళ్లూరి విజయ్ కుమార్, అల్లిక సంతోష్ కుమార్, అశోక్ సింగ్, కామని అనంతలక్ష్మి, ధనలక్ష్మి, తిప్పర్తి నాగమణి, స్వరూప రెడ్డి, పద్మ, కమల, యాగలక్ష్మి, ఉల్లంగి పద్మ, ఇనుప శ్రీనివాస్, గాలి రాము గౌడ్, సైదులు, మునయ్య, అంకాల ఉపేందర్, వెంకటేశ్వర్లు, బానోత్ ప్రసాద్, కోరకొప్పు డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

## నందికొట్కూరు అబ్జర్వర్‌గా శ్రీనివాస రెడ్డి నియామకం

**మంత్రాలయం, జూన్ 16 (పీపుల్స్ డైరీ) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు నంద్యాల పార్లమెంటు నందికొట్కూరు నియోజకవర్గం కు తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ గా కర్నూలు జిల్లా



తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి ని తెలుగుదేశం పార్టీ అధిష్టానం నియమించిది. నందికొట్కూరు నియోజకవర్గం ఇంచార్జి మాండ్ర శివనాంద రెడ్డి అధ్వర్యంలో నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే జయసూర్య అధ్యక్షతన మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్ చార్జిలు, యూనిట్ ఇన్ చార్జి లు, బూతు ఇన్ చార్జి లు ముఖ్య నాయకులు కార్యకర్తలు తో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గం పరిశీలకులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అన్ని కమిటీలు త్వరగా పూర్తి చేయాలని, నియోజ కవర్గంలో ఉన్న సమస్యలు పై చర్చించారు ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మున్సిపల్ కార్యదర్శిగా జాకట ప్రేమ్ దాస్



**మేడ్చల్, జూన్ 16 (పీపుల్ డైరీ) :** మేడ్చల్ మున్సిపాలిటీలో పరిధిలో మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో నిర్వ హించిన సమావేశంలో ఏకగ్రీవంగా బిజెపి నాయకులు మున్సిపల్ ప్రధాన కార్యదర్శిగా జాకట ప్రేమ్ దాస్ గా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జాకట ప్రేమ్ దాస్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మరోసారి ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం చాలా ఆనందంగా ఉందని అలాగే పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూన్ 16 (పీపుల్స్ డైరీ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ,కొంపల్లి మున్సిపాలిటీ,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షుల అభిప్రాయ సేకరణ సమావేశంలో, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో, కో-ఆర్డినేటర్లు పారిజాత నరసింహ రెడ్డి,దుర్గం భాస్కర్,జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా నిర్వహించిన, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు,బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ నాయకులు,మైనారిటీ నాయకులు మరియు మహిళ నాయకులు పాల్గొన్నారు.

## ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



**మేడ్చల్, జూన్ 16 (పీపుల్ డైరీ) :** ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్ నిత్యానందమును డబిల్ పూర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భాగ్యరెడ్డి కమిషనర్ కార్యాలయంలో ఆయనను కలిసి శాలతో సత్కరించి పుష్పగుచం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు కలిసినేతలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు వీర్లపల్లి భాగ్యరెడ్డి, తలారి అశోక్, సారా రాజశేఖర్ గౌడ్, జింకల నరేష్ రాజశేఖర్, బలరాం చారి ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు, ప్రాముఖ్యతపై పాఠశాల విద్యార్థులకు అవగాహన: ట్రాఫిక్ ఏసీపీ



**ఖమ్మం, జూన్ 16 (పీపుల్స్ డైరీ) :** ట్రాఫిక్ నియమాలను పాటించడం అనేది వ్యక్తిగత భద్రతకు సంబంధించిన విషయం మాత్రమే కాకుండా సమాజానికి దోహదపడే మార్గమని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అన్నారు. రోజువారీ జీవితంలో ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత పై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రిక్కబజార్ స్కూల్ లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను విద్యార్థులకు చిన్న వయస్సులోనే నేర్పించ డం ద్వారా, విద్యార్థులలో క్రమశిక్షణ, బాధ్యతలను గుర్తు చేస్తాయని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం ద్వారా ట్రాఫిక్ సజావుగా సాగుతుందని, అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని, తద్వారా అందరికీ సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించవచ్చని అన్నారు. అందులో భాగంగానే సోమవారం స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించిన అనంతరం నగరంలోని పలు రోడ్లపై ట్రాఫిక్ నియంత్రణకు పాటించాల్సిన నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ, ఆర్ఐ సాంబశివరావు, ఎస్సై రవి, రాము తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్, జూన్ 16 (పీపుల్ డైరీ) :** గౌడవెల్లి గ్రామ మాజీ సర్పంచ్, జగన్ రెడ్డి జన్మ దినం సందర్భంగా గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గౌడవెల్లి లోని కృషి హోమ్ అనాథ పిల్లలకు రెయిన్ కోట్ లను పంపిణీ చేశారు. పేదింటి ఆడపిల్లలకు పుస్తె మట్టలను అందజేస్తున్న ఆయన తన జన్మదినం సందర్భంగా వర్షాకాలంలో పాఠశాలలకు విద్యార్థులు వానకు తడువద్దని ఉద్దేశంతో రైన్ కోట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీమంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు జగన్ రెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జగన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని జన్మదిన సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం పద్మ జగన్ రెడ్డి దంపతులు ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు భాస్కర్ యాదవ్, దయానంద్ యాదవ్, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, రణధీర్ రెడ్డి , గోమారం శ్రీనివాస్ రెడ్డి, సంజీవ, హేమంత్ రెడ్డి, పెంటయ్య, జైపాల్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సింహాలు యాదవ్, కే రాజు శ్రీనివాస్, కృష్ణ యాదవ్, భాస్కర్ రెడ్డి, నవీన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రామ కృష్ణ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు..



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com